Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY
CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 177 పేజీలు - 08
గురువారం, సెప్టెంబర్ 21, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## కేంద్రపాలిత ప్రాంతంగా
# హైదరాబాద్

### - మోదీ కొత్త ఎత్తులో నిజమెంత.?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు సోమవారం (సెప్టెంబర్ 18న) ప్రారంభమయ్యాయి. తొలిరోజు పూర్తిగా పాత పార్లమెంటు భవనం గొప్పదనం. అందులో ఆమోదించిన బిల్లులు, చేసిన చట్టాలు, తదితర అంశాలపై సుదీర్ఘంగా నేతలు ప్రసంగించారు. మోదీ ప్రసంగం ఇందులో హైలెట్‌గా నిలిచింది. దాదాపుగా తొలిరోజు పూర్తిగా 75 ఏళ్ల పాత పార్లమెంట్ భవనంపైనే సుదీర్ఘ చర్చ జరిగింది.

#### రెండో రోజు నుండే కీలకం

ఎవరూ ఊహించని విధంగా కేంద్రం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసింది. ఐదు రోజుల సమావేశాల ద్వారా అనేక కీలక బిల్లులు ఆమోదించాలని భావిస్తోందని ప్రచారం జరుగుతోంది. ఇందులో మహిళా రిజర్వేషన్ బిల్లు, వన్ నేషన్ వన్ ఎలక్షన్‌తో పాటు పలు కీలక బిల్లులు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం సుదీర్ఘంగా జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు బిల్లులపై ఆమోదం తెలిపినట్లు సమాచారం. దీంతో మంగళవారం నుంచి జరిగే సమావేశాలు కీలకం కానున్నాయి. మంగళవారం ఉదయం మొత్తం పాత పార్లమెంట్ భవన్‌లో ఫొటో సెషన్, నేతల ప్రసంగాలే ఉండనున్నాయి. మధ్యాహ్నం 1 గంట తర్వాత కొత్త భవనంలో సభ ప్రారంభం అవుతుంది. ఇందులో తొలి బిల్లు మహిళా రిజర్వేషన్ గురించి అని తెలుస్తోంది. అయితే ఈ బిల్లుతోపాటు తెలంగాణకు చెందిన మరో కీలక

6లో ▶



## మహిళా రిజర్వేషన్ బిల్లుకు
# లోక్‌సభ ఆమోదం

### - అనుకూలంగా 454 మంది వ్యతిరేకంగా 2 ఓట్లు
### - చట్టసభల్లో మగువలకు 33 శాతం సీట్లు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఏళ్లుగా మూలుగుతున్న మహిళా రిజర్వేషన్ల బిల్లును లోక్‌సభ ఆమోదించింది. ప్రత్యేక పార్లమెంటు సమావేశాల రెండో రోజు అంటే మంగళవారం లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. నారీ శక్తి వందన్ అధినియమ్ అనే పేరుతో కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈ మహిళా రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై అధికార విపక్ష సభ్యులు సుదీర్ఘ చర్చ నిర్వహించిన అనంతరం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఓటింగ్ నిర్వహించారు. ఆ సమయంలో సభలో మొత్తం 456 మంది సభ్యులు ఉన్నారు. అందులో 454 మంది ఎంపీలు.. ఈ మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా ఓటు వేయగా కేవలం ఇద్దరు మాత్రమే వ్యతిరేకిస్తూ ఓటు వేశారు. దీంతో ఈ మహిళా రిజర్వేషన్ల బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందినట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. కొత్త పార్లమెంటు భవనంలో లోక్‌సభలో ప్రవేశపెట్టిన తొలి బిల్లు ఆమోదానికి నోచుకుంది.

6లో ▶

# దసరాకు విశాఖ నుండి పాలనా



### - ఏపీ కేబినెట్ భేటీలో సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు
### - దసరా నుంచి విశాఖ వేదికగా పాలన ప్రారంభం
### - ప్రభుత్వ ఉద్యోగులకు వరాలు ప్రకటించారు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖ నుండి పరిపాలన ప్రారంభంపై క్లారిటీ ఇచ్చారు. విజయదశమి కి విశాఖ నుండి సీఎం కార్యాలయం పాలన ప్రారంభమవుతుందన్నారు. విశాఖలో కార్యాలయాల ఎంపికపై కమిటీని నియమించాలని నిర్ణయం తీసుకున్నారు. కమిటీ సూచనల మేరకు కార్యాలయాల ఏర్పాటు చేయనున్నారు. అలాగే ముందస్తు, జమిలి ఎన్నికలు పై కేంద్రం నిర్ణయం ప్రకారం ముందుకి వెళతామన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో పలు బిల్లులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగులకు జీపీఎస్ అమలు బిల్లుకు మంత్రివర్గం ఆమోదించింది. అలాగే ఉద్యోగులపై వరాల జల్లు కురిపించింది. ఉద్యోగి రిటైర్ అయ్యే సమయానికి ఇంటి స్థలం లేనివారికి కచ్చితంగా ఇంటిస్థలం ఉండాలని ఇది ప్రభుత్వ బాధ్యతగా ఉండాలన్నారు ముఖ్యమంత్రి జగన్. రిటైరైన తర్వాత కూడా ఉద్యోగులు, వారి పిల్లలకు ఆరోగ్య శ్రీ కింద అందరూ కవర్ అయ్యేలా చూడాలన్నారు. రిటైరైన పిల్లల చదువులు కూడా ఫీజు రియింబర్స్‌మెంట్ కింద కూడా ప్రయోజనాలు అందేలా చూడాలన్నారు. ఈ మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు సీఎం.ప్రైవేటు యూనివర్శిటీల చట్టంలో

6లో ▶

## నా అసెంబ్లీ సీటు
# వదులుకుంటా

### - మహిళా బిల్లు అమల్లోకి రావాలన్న కేటీఆర్



### - మహిళా రిజర్వేషన్ల బిల్లును స్వాగతిస్తున్నా
### - ఆ కోటాలో నా సీటు వదులుకోవటానికి సిద్ధం
### - మంత్రి కేటీఆర్ కీలక కామెంట్స్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఎట్టకేలకు మోక్షం లభించనుంది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే ఈ బిల్లుకు ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్రమంత్రి మండలి సెప్టెంబర్ 18న ఆమోదం తెలిపింది. ఆ తర్వాత రోజు బిల్లు లోక్‌సభ ముందుకు వచ్చింది. ప్రస్తుతం బిల్లుపై పార్లమెంట్‌లో చర్చ జరుగుతోంది. ఈ బిల్లులో పొందుపరిచిన అంశాల ప్రకారం లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో

6లో ▶

## అసెంబ్లీ సమావేశాలకు
# హాజరవుతాం

### - జనం కోసం ఎన్ని అవమానాలైనా భరిస్తామన్న టీడీపీ నేత
### - ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని వెల్లడి
### - వీధుల్లో పోరాటం ఆపబోమని స్పష్టతనిచ్చిన లోకేశ్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ లో నేటి నుంచి జరగనున్న అసెంబ్లీ సమావేశాలకు హాజరవ్వాలని తెలుగుదేశం పార్టీ శాసనసభాపక్షం నిర్ణయించింది. నేటి నుంచి ఈ నెల 27 వరకు జరగనున్న సమావేశాలలో పార్టీ ఎమ్మెల్యేలు అందరూ పాల్గొంటారని తెలిపింది. పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టు తదనంతర పరిస్థితుల నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాలకు హాజరవడంపై బుధవారం పార్టీలో చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా ప్రజా సమస్యలపై పార్టీ చేస్తున్న పోరాటంలో వెనక్కి తగ్గేది లేదని

6లో ▶



## వార్ రూమ్‌లో
# కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ

### - టికెట్ కోసం నేతల టెన్షన్

న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు సమయం దగ్గర పడుతుంటే ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని గద్దె దించాలని ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీలు పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నాయి. అయితే ఇటీవల బీజేపీని వెనక్కి నెట్టి తెలంగాణలో దూకుడు చూపిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారెంటీ లను ప్రకటించి, ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ఇక తాజాగా మరో అడుగు ముందుకు వేసిన కాంగ్రెస్ పార్టీ వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు తెలంగాణ రాష్ట్రంలో అభ్యర్థుల ఎంపికపై కసరత్తును ముమ్మరం చేసింది. కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించింది. ఈ క్రమంలో స్క్రీనింగ్ కమిటీ వార్ రూమ్లో సమావేశం కానుంది. ఈ సమావేశంలో 35 చోట్ల అభ్యర్థులను ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్టు సమాచారం. దీంతో త్వరలోనే మొదటి విడత అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్

6లో ▶

# పురందేశ్వరి ఒంటరి పోరాటం

### - ఏపీ బీజేపీలో సీనియర్లు అంతా సైలెంట్ అయ్యారా.?



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ బీజేపీ విచిత్రమైన పరిస్థితుల్లో ఉంది. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి మాత్రమే అప్పుడప్పుడు ప్రెస్ మీట్లు పెడుతున్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. కానీ ఇతర నేతలు మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. రాజకీయంగా అత్యంత సున్నితమైన అంశాలపై ఇప్పుడు హాట్ హాట్ డిబేట్స్ జరుగుతున్నాయి. కానీ బీజేపీ వాయిస్ మాత్రం ఎక్కడా వినిపించడం లేదు. ఆ పార్టీలో సీనియర్లు , మీడియాతో తరచూ మాట్లాడేవాళ్లు అంతా

6లో ▶

# తెలంగాణ జలసిరి

### - నీటిలభ్యతతో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానానికి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)**అది ఉమ్మడి రాష్ట్రం.. తెలంగాణ ప్రాంతం ఆకలేస్తే భూమి వైపు దాహం వేస్తే ఆకాశం వైపు చూసిన రోజులున్నాయి. ముఖ్యంగా 2001 తర్వాత చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు కరువు కరాళ నృత్యం చేసి ఎంతో మంది రైతులను పంటలు పండించలేక ఎండిపోయి ఆత్మహత్యలు చేసుకున్నారు. తాగేందుకు గుక్కెడు నీరు కూడా కరువైన పరిస్థితులు ఏర్పడ్డాయి. తెలంగాణ నీటి గోస, రైతుల ఆక్రందనతో ఆత్మహత్యలు పెరిగి దేశమంతా ప్రకంపనలు చెలరేగాయి. బషీర్ బాగ్ లో రైతుల ఆందోళనలో కాల్పులు జరిగి ప్రాణాలు పోయాయి. అంతటి

6లో ▶

# డబ్బా కొట్టడం కాదు కేటీఆర్

### - దమ్ముంటే ఆ సీట్లు మహిళలకు కేటాయించండి
### - బీఆర్ఎస్ సీట్లలో మహిళలకు 33 శాతం ఇవ్వాలని షర్మిల డిమాండ్
### - మహిళలపై మీకు ప్రేమ లేదని విమర్శ
### - సిరిసిల్ల, గజ్వేల్, సిద్ధిపేట స్థానాలను త్యాగం చేయాలని డిమాండ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తన సీటు పోయినా పర్వాలేదని, కానీ మహిళా రిజర్వేషన్ అమలులోకి రావాలని మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వచ్చే వరకు ఎందుకు ఎదురుచూస్తున్నారు, మీకు నిజంగా ఇవ్వాలని ఉంటే ఇప్పుడు కూడా సిరిసిల్ల సీటును మహిళలకు కేటాయించవచ్చునని సూచించారు. గజ్వేల్, సిద్ధిపేట, సిరిసిల్లలో మహిళల ఓట్లే అధికం కాబట్టి దమ్ముంటే మీ సీట్లను ఇప్పుడే త్యాగం చేయండి అని మంత్రి కేటీఆర్ కు సవాల్ విసిరారు షర్మిల. అలా చేసినప్పుడే మీకు నిజంగా మహిళల పట్ల చిత్తశుద్ధి ఉందని నమ్ముతామన్నారు. మహిళల పట్ల మీకు ఎంతో చిత్తశుద్ధి ఉందని, మీవి

6లో ▶

## వాడీ కేంద్రంలో పోషణ మహోత్సవాలు

**- చిరుధాన్యాల ప్రాముఖ్యతను తెలియజేసే కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ మహేష్**



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో గల అంగన్ వాడీ కేంద్రంలో పోషణ మహోత్సవాల కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సముద్రం సాయి కుమార్ గారితో కలిసి పాల్గొన్న మేడ్చల్ మున్సిపల్ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ పోషణ మహోత్సవాలు,చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ చిరు ధాన్యాలతో తయారు చేసే వంటకాలను చూపిస్తూ చిరుధాన్యాలు అందులోని పోషక విలువలను వివరిస్తూ తదనంతరం ఆడ పిల్లల వ్యక్తి గత విషయాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలగజేయాలని తెలియజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడినప్పటినుండి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కే సి ఆర్ కిట్,అమ్మ ఒడి,కే సి ఆర్ న్యూట్రిషన్ కిట్లు,ఆరోగ్య లక్ష్మీ లాంటి విప్లవాత్మక పథకాలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు,తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు,తెలంగాణ రాష్ట్ర కార్మిక,ఉపాధి శాఖ మంత్రి వర్యులు చామకూర మల్లారెడ్డి,మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ్మా రెడ్డి గార్ల ఆధ్వర్యంలో 23వ వార్డును అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని నా పైన నమ్మకంతో నాకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ఎళ్ళవేలలా అందుబాటులో ఉంటానని వార్డులో ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలియజేసిన కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమలి.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ,మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్స్ సముద్రం సాయి కుమార్,కౌడే మహేష్ కురుమ,సి పి డి ఓ ఉదయ శ్రీ,ఎ సి డి పి ఓ స్వర్ణలత,అంగన్ వాడీ టీచర్స్ సూపర్ వైజర్ హైమావతి,మేడ్చల్ జిల్లా మహిళా సాధికారత కేంద్రం సభ్యులు ప్రియాంక,వాసవి,సరితా మేడ్చల్ మున్సిపల్ అంగన్ వాడీ టీచర్లు శోభా,ఇందిరా, విజయలక్ష్మీ,ఉమారాణి,ధనలక్ష్మీ,ఆశా వర్కర్లు వసంత,అంగన్ వాడీ ఆయాలు,బాలింత స్త్రీలు,గర్భిణీ స్త్రీలు,తల్లులు,పిల్లలు మేడ్చల్ పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కెన్ లీడ్ ఫౌండేషన్, రఘునాథ్ ట్రస్ట్ ద్వారా పేద పిల్లలకు బ్యాగ్ లు పంపిణి



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** సామాజిక సే వలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని యూత్ క్యాన్ లీడ్, రఘునాథ్ ఫౌండేషన్ చైర్మన్ సాయిరాం యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం యూత్ క్యాన్ లీడ్, రఘునాథ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖానామేట్, ఇజ్జత్ నగర్ లల్లో ఉన్న ప్రభుత్వ మండల ప్రాథమిక పాఠశాలాల్లో చిన్నారులకు బ్యాగ్స్ అందించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అయన మాట్లాడుతూ.. యూత్ క్యాన్ లీడ్ ద్వారా విద్యార్థులకు బ్యాగులు, చిరు వ్యాపారులకు గొడుగులు, ఆటో డ్రైవర్ల కు ఉచితంగా హెల్త్ కార్డ్స్ ఏర్పాటు చేశామన్నారు. పేదలకు సేవ చేస్తే దేవుడి అనుగ్రహం ఉంటుందని చెప్పారు. సంపాదనలో కొంత మొత్తాన్ని పేదలకు ఖర్చు చేయాలని సూచించారు. ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని రెండు కాలనీ వాసులు రఘు నాథ్ యాదవ్ టీం బృందంను అభినందించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు భరత్, రాజేష్,గంగల పవన్, కుమార్, అఖిల్, కొండా గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాల్లో మొవ్వ సత్యనారాయణ



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** హాఫీజ్పేట్ డివిజన్ లో (ఓల్డ్ హాఫిజ్పేట్ ) టీం త్రిశూల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మొవ్వా సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయక మండపాలను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో భక్తులకు వడ్డించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొరదాల నరేష్, జితేందర్,సంగారెడ్డి,కృష్ణ, సందీప్ రెడ్డి,సునిల్ రెడ్డి,అక్షియ్ గౌడ్,విజయ్ కుమార్,అవినాష్ గౌడ్,బీజేపీ నాయకులు, కార్యకర్తలు,కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి సేవలో బిఆర్ఎస్ బండి రమేష్



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్ )** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ,వివేకానంద నగర్ డివిజన్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూజ కార్యక్రమలలో పాల్గొన్నారు. నియోజకవర్గంలోనీ ఆల్విన్ డివిజన్, వివేకానంద నగర్ డివిజన్ లోని పలు కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నిమజ్జనం వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో ముగించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిల్వర్ మనీష్,శివ,సాయి,అనిల్, అఖిల్, శ్రీకాంత్,శంకర్, నీకేల్,భరత్,ఈస్ట్ సాయి కాలనీ ప్రెసిడెంట్ కె ప్రకేష్, శోర్య వర్ధన్,సతీష్,రమేష్,అఖిల్, ఎలాష్,దినేష్ బాబు,సాయి, లక్ష్మి,ప్రసాద్,శరత్, విగేష్, వాసు, శ్రీను,నందన్,మహేష్, ప్రదీప్,చిన్న,దుర్గ తదితరులు పాల్గొన్నారు

## లబ్ధిదారునికి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు



**మంథని( ప్రశ్న న్యూస్ )** లబ్ధిదారునికి చెక్కును పంపిణీ చేసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు బుధవారం రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సైనస్ బేగం కు షాదీ ముబారక్ చెక్కును లబ్ధిదారునికి పంపిణీ చేసినా రు అతని వెంట సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ దంపతులకు సన్మానం



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని నియోజక వర్గం రా మగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో పల్లె వాడ వినాయక కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు లను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జక్కుల శ్రీనివాస్, మండల శంకర్, ఈరవేన అనిల్ కుమార్, కట్టేకొల మని, మేకల రమేష్, మేకల రాంచందర్, మేడగొండ రవి, మహేష్, కొమురయ్య, తిరుపతి, సిరిపురం రాకేష్, గేల్లు శేకర్, ఎలుక గట్టయ్య, మండల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని సేవలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్నా ప్రభుత్వ విప్ గాంధీ**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హుడా ట్రేడ్ సెంటర్ లోని గాంధీ ఎస్టేట్ వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండప నిర్వహకుల ఆహ్వానం మేరకు పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ గార్ల తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్, శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లేష్ గౌడ్ ,మల్లేష్, అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన అదుర్స్

**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** మాదాపూర్ లోనీ శిల్పారామం లో బీహార్ కనెక్ట్ చేనేత హస్త కళ మేళ సందర్భంగా అనూష, శ్రీనివాస్, ఒగ్గ ప్రవీణ్, శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గజవదన, కులుకగా నడవరో, రారవేణు, తక్కువవేమి మనకు,హిందోళం తిల్లానా, బ్రహ్మాంజలి,జతిస్వరం,వినాయక కౌత్వం, మండూక శబ్దం, కొలువైతివా మొదలైన అంశాలను ప్రదర్శించారు. మాధవి, భావన, సంజిత, లోచన, మానస, ఆశ్రిత, అనుష్క,సాత్విక, హర్షిని, పూర్వి, లు ప్రదర్శించిన కళారూపాలు వీక్షకులను కనువిందు చేశాయి.



## ప్రజా సమస్యల పరిష్కారమే మొదటి లక్ష్యం

**- ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు**

**- సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నల్లగండ్ల గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని ప్రజలకూ హామీ ఇచ్చారు. డివిజన్ పరిధిలో ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈ సునీల్ వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ సీనియర్ నాయకులు గిరి, చందు, కాలనీ వాసులు, స్థానిక నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంథని మున్సిపల్ పరిధిలోని రెడ్డి సంఘం భవనంలో పెట్టిన వినాయకుని దర్శించుకున్న పుట్ట శైలజ



**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని పట్టణంలోని మంథని రెడ్డి సంక్షేమ సంఘంలో గణపతి నవరాత్రుల సందర్భంగా వినాయక ప్రతిమను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్న సుఖశాంతులతో అష్ట ఐశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని నియోజకవర్గ ప్రజలందరూ కోరుకున్నా మున్సిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజ పార్టీ సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత

**- సత్యనారాయణ సేవలు భేష్**

**- ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ఇద్దరు పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం తన వంతు ఆర్థిక చేయూతను అందించడం గొప్ప విషయమని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ బి బ్లాక్ కు చెందిన విద్యార్థి సుమంత్,మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎంఎ నగర్ కి చెందిన గంగభావని అనే పేద విద్యార్థినికి ఉన్నత చదువుల కోసం చెరో రూ.25 వేల చొప్పున రూ. 50,వేల ఆర్థిక సహాయాన్ని శ్రీ రాఘవేంద్ర ఉడిపి హొటల్ అధినేత సత్యనారాయణ మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ చేతుల మీదుగా బుధవారం అందజేశారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శ్రీ రాఘవేంద్ర ఉడిపి హొటల్ అధినేత సత్యనారాయణ గొప్ప మనసున్న వ్యక్తి,మానవతా దృక్పథంతో పేద విద్యార్థుల చదువు కోసం తన వంతు సహాయంగా ముందుకు రావడం చాలా అభినందనీయమన్నారు. ఇతరులకు ఆదర్శంగా నిలిచారు అని అన్నారు.ఆర్థిక పరిస్థితులు విద్యకు ఆటంకం కలకూడదని ఉద్దేశంతో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇద్దరి భవిష్యత్తు,ఉన్నత స్థాయిలో ఉండాలని ఆయన అకాంక్షించి చూపిన చొరవ ఇతరులకు ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో రమణ, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## చీకట్లోనే చివరి మజిలీ


**- విద్యుత్ పోలు వేసి సమస్య పరిష్కరించాలని విద్యుత్ అధికారులు కోరిన గ్రామ సర్పంచ్**



జగిత్యాల (ప్రశ్న న్యూస్) రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలో స్మశాన వాటికలో విద్యుత్ దీపాలు లేకపోవడంతో రాత్రి సమయంలో ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలు నిర్వహించడం ఎంతో కష్టంగా మారింది.రాత్రి సమయంలో స్మశాన వాటిక వరకు వెళ్లడానికి విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయలేరు. అంత్యక్రియలకు వెళ్లేవారు పాములు పురుగుల వలన భయం భయంగా స్మశాన వాటిక వరకు వెళ్లాల్సి వస్తుంది ఆఖరి మజిలీ అనంతరం స్నానాలు చేసేందుకు బోరు వేయించిన విద్యుత్ కనెక్షన్ లేకపోవడంతో ప్రజలు స్నానాలకు ఇబ్బంది పడుతున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ పోలను వేయించి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ బత్తిని రాజేశం బుధవారం రోజున జరిగిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో విద్యుత్ అధికారులను కోరారు.

## ఈనెల 25న చర్లపల్లి ఖైదీల వ్యవసాయక్షేత్రంలో 12 పశువులకు వేలం

**- పశుపోషణలో అనుభవం ఉన్న రైతులకు అనుమతి - కళాసాగర్**




**చర్లపల్లి (ప్రశ్న న్యూస్)** చర్లపల్లి ఖైదీల వ్యవసాయక్షేత్రంలో (ఓపెన్ జైలు) నెల 25వ తేది సోమవారం పశువులు బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నమని ఒపెన్ ఎయిర్ జైలు సూపరింటెండెంట్ టి.కళాసాగర్ తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ డీఐజీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 12 జేర్సీ మగ దూడలకు వేలం పాట నిర్వహిస్తామని తెలిపారు. పశుపోషణలో అనుభవం ఉన్న వారికి మాత్రమే ఈ వేలంపాటలో అనుమతి ఇస్తామని తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు ఆదార్ కార్డుతో పాటు 5 వేల రూపాయలను ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు ధరావత్ చెల్లించిన వారికి అనుమతి ఇస్తామని అన్నారు. వేలం పాటలో గెలుపొందిన వారు ధరావత్ సోమ్ము పోను మిగిత సోమ్ము చెల్లించి పశువులను తీసుకొనిపోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 868679797, 9949861984, 8074119230 నెంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# 1వినాయక చవితి వెనక దాగిఉన్న ప్రకృతి పరమార్థం



**- శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం !**

**-ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే !!**

ఏ పని తలపెట్టిన విఘ్నేశ్వరుడిని పూజించి మొదలు పెడితే ఆ పని ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తవుతుందని ప్రజల నమ్మకం. హిందువులు జరుపుకునే పండుగల్లో వినాయక చవితికి అత్యంత ప్రాధాన్యత ఉంది. ప్రజలు వినాయక చవితిని 3 నుండి 11 రోజులవరకు వారి వారి స్తోమతను బట్టి భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం ఒక గొప్ప సంప్రదాయం. అయితే వినాయక చవితి ఎప్పుడు బాద్రపద మాసం అంటే ఆగష్టు- సెప్టెంబర్ నెల్లల్లోనే ఎందుకు జరుపుకుంటారో దీని వెనక ఉన్న కారణాల గురించి పరిశోధిస్తే ప్రస్తుతం చాలా మంది పాశ్చాత దేశాలను అనుసరిస్తు మన సంప్రదాయాలను, మనం పాటించే నియమాలను చాదస్తం అని కొట్టి పారేస్తున్నారు. కానీ మన పూర్వికులు పాటించే ప్రతి విషయం వెనక ఏదో ఒక పరమార్థం దాగి ఉంటుందనేది యధార్థం. వినాయాక చవితి పండగను భాద్రపద మాసంలో వచ్చే మొదటి చవితి రోజు జరుపుకుంటారు. ఈ రోజు మట్టితో వినాయకుని ప్రతిమతో పాటు పసుపు ముద్దని చేసి వినాయకుని ప్రతిమని ప్రతిష్టించిన చోటే ఉంచి పూజిస్తారు. వినాయకుని పూజకి 21 రకాల పత్రులను (ఆకులు) వినియోగిస్తారు. పూజకి ఉపయోగించే ప్రతి ఆకు ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. అలాగే ఆవిరి పైన చేసే వంటకాలనే నైవేద్యంగా ఉపయోగిస్తారు. దీనికి కారణం భాద్రపద మాసం అంటే ఆగష్టు, సెప్టెంబర్ లలో వర్షాలు ఎక్కువగా కురుస్తుండడంతో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా జలుబు, జ్వరం లాంటి వ్యాధులు ఎక్కువగా ప్రబలడంతో మనిషిలో వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుంది. అందుకే వినాయకుని పూజకు ఉపయోగించే పత్రిలో జిల్లేడు, మారెడు, తులసీ మొదలైన ఔషద గుణాలున్న ఆకులను ఉపయోగిస్తారు. అలానే ఆవిరిపైన వండిన ఆహారాలు పదార్థాలను ప్రసాదంగా తీసుకోవడంవల్ల జీర్ణ వ్యస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అందుకే వినాయక చవితిని ఆగష్టు- సెప్టెంబర్ నెలల్లో జరుపుకుంటారు

## వినాయక చవితి చరిత్ర - ప్రాముఖ్యత

వినాయక చవితి పండుగ ఎప్పుడు ప్రారంభమయిందో సరైన అవగాహన లేనప్పటికీ, మహారాష్ట్రలో చత్రపతి శివాజీ మహరాజ్ (మరాఠా సామ్రాజ్య స్థాపకుడు) పాలనలో ఈ వేడుకలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. మేధస్సు, విజయం, పవిత్రతకు ప్రధాన మూలాధారమైన వినాయకుని కోసం ఈ పండుగని జరుపుకునేవారని, ప్రతి కళలోను నైపుణ్యాలు కలిగిన వినాయకుడు, తనను పూజించిన భక్తుల పట్ల కృపతో, ఆయా కార్యాలు, కళలనందు విఘ్నాలు లేకుండా పూర్తి చేయడానికి అనుగ్రహిస్తాడని భక్తులు ప్రగాఢంగా విశ్వాసిస్తు విఘ్నాలకు నాయకునిగా విఘ్ననాయకుని పూజించడం జరుగుతుంది.

## వినాయక చవితి ఎలా జరుపుకుంటారు

వినాయక చవితి రోజున వినాయకుని సరికొత్త ప్రతిమను ఇంటికి తీసుకుని వచ్చి, ఈ ప్రతిమను పది రోజుల పాటు పూజించడం జరుగుతుంది. ఈ పది రోజుల తరువాత, విగ్రహాన్ని నీటిలో నిమజ్జనం చేయడం జరుగుతుంది. తమ ప్రాంతాలలో ప్రతిష్టించిన వినాయక విగ్రహాలకు పది రోజుల పాటు పూజల అనంతరం ప్రజలందరు కలిసికట్టుగా, ఊరేగింపుగా ఆయా ప్రాంతాల వినాయకుని విగ్రహాలను తీసుకుని వెళ్లి, ఆయా ప్రాంతాలలో ఉన్న చెరువులు, కుంటలు, నదులలో నిమజ్జనం చేయడం జరుగుతుంది. అతిథిగా, వచ్చిన వినాయకునికి రోజుకు మూడు సార్లు నైవేద్యాన్ని సమర్పిస్తారు. దేవాలయాలలో కూడా అదే విధంగా ఆలయ అధికారుల పూజారుల ఆద్వర్యంలో పండుగ జరుపుకుంటారు.

## వినాయకుని ఎందుకని మొదటగా పూజిస్తారు

ఒక రోజు దేవతలు, మునులు పరమేశ్వరుని దగ్గరకు వెళ్లి మాకు ఏ పనిని తలపెట్టినను విఘ్నాలు రాకుండా కొలుచుకోవడానికి వీలుగా ఒక దేవుడిని కనికరించమని కోరగా. ఆ పదవికి గజాననుడు, కుమార స్వామి ఇద్దరు పోటీ పడ్డారు. ఆ సమస్య పరిష్కరించడానికి శివుడు, మీలో ఎవరైతే ముల్లోకాలలోని అన్ని పుణ్య నదులలో స్నానం చేసి ముందు వస్తారో, వాళ్లే ఈ పదవికి అర్హులు' అన్నాడు. దానికి అంగీకరించిన కుమార స్వామి వెంటనే తన నెమలి వాహనమెక్కి వెళ్లి పోయాడు. గజాననుడు మాత్రం చిన్న బోయిన ముఖంతో తండ్రీ, నా బలాబలాలు తెలిసీ మీరు ఇలాంటి షరతు విధించటం సబబేనా, దయ తలచి ఏదైనా తరుణోపాయం చెప్పమని కోరాడు. అంతట శివుడు వినాయకునికి ఈ మంత్రం ఉపదేశిస్తు

**సకృన్ నారాయణే త్యుక్త్వా పుమాన్ కల్పశత త్రయం ! గంగాది సర్వతీర్థేషు స్నాతో భవతి పుత్రక**

కుమారా ఇది నారాయణ మంత్రం, ఇది ఒకసారి జపిస్తే మూడు వందల కల్పాలు పుణ్య నదులలో స్నానం చేసినట్టవుతుంది. షరతు విధించిందీ తండ్రే, తరుణోపాయం చూపిందీ తండ్రే కాబట్టి, ఇంక తాను గెలవగలనో లేదో, కుమార స్వామి తిరుగుతు ఉంటే నేను ఇక్కడే ఉండి ఎలా గెలుస్తాను అని సందేహించకుండా, ఆ మంత్రాన్ని భక్తి శ్రద్ధలతో జపించుచు, మూడు మార్లు తల్లిదండ్రులకు ప్రదక్షిణ చేసి కైలాసంలోనే ఉండి పోయాడు. అక్కడ కుమార స్వామికి, మూడు కోట్ల యాభై నదులలో, ఏ నదికెళ్లినా అప్పటికే గజాననుడు ఆ నదిలో స్నానం చేసి తనకెదురు వస్తున్నట్లు కనిపించే వాడు. అన్ని నదులు తిరిగి, కైలాసానికి వచ్చేసరికి అన్నగారు, తండ్రి పక్కనే ఉన్నాడు. తన అహంకారానికి చింతించి, 'తండ్రీ, అన్నగారి మహిమ తెలియక ఏదో అన్నాను. నన్ను క్షమించి అన్నకు ఆధిపత్యం ఇవ్వండీ' అని కోరగా భాద్రపద శుద్ధ చవితి రోజు గజాననుడు, విఘ్నేశ్వరుడైనాడు. దీంతో విఘ్నాలు దరిచేరకుండా విఘ్నాలకు అధిపతి అయిన విగ్నేశ్వరునికి మొదటి పూజలు చేసే సంప్రదాయం ప్రారంభమైంది. దీంతో ప్రతిరోజు దేవునికి పూజ చేసే ముందు ప్రధానంగా వినాయకుని శ్లోకంతో ప్రారంభించడం ఆనవాయితీగానే కాకుండా, సాంప్రదాయంగా కూడా వస్తు ఉంది.

## వినాయకుని నిమ్మజనం

రుతు ధర్మాన్ననుసరించి జరుపుకునే పండుగలలో వినాయక చవితి ముఖ్యమైంది. వర్ష రుతువులో భాద్రపద శుద్ధ చవితినాడు వినాయక చవితి పండగ జరుపుకుంటాం. వేసవి తాపం తగ్గి, బీటలు వారిన భూమి వర్షపు జల్లులతో ప్రాణశక్తిని గ్రహించి పచ్చదనాన్ని సంతరించుకుంటుంది. కలువలు, తామరలు, పుష్పాలు పరిమళాలను వెదజల్లుతాయి. నదులు నీటితో నిండి జీవకళ వృద్ధి చెందుతుంది. బుధుడు అధిపతిగా ఉన్న హస్త నక్షత్రం వినాయకుడి జన్మనక్షత్రం. బుధ గ్రహానికి ఆకుపచ్చని వర్ణమంటే చాలా ఇష్టం. అందుకే గణనాధుడికి గడ్డిజాతి మొక్కలంటే ఎంతో ఇష్టం. వినాయకునికి గరికతో పాటు, వివిధ రకాల పత్రితో పూజిస్తారు. గణేషుడి పూజకు ఒండ్రుమట్టితో చేసిన ప్రతిమను మాత్రమే ఉపయోగించడం లోను ఒక విశేషముంది. పండుగ వచ్చేది వర్ష రుతువులో కాబట్టి ఆ సమయంలో చెరువులు పూడికతో నిండి ఉంటాయి. ప్రతిమల తయారీ కోసం బంకమట్టిని చెరువుల నుంచి తీయడం వల్ల పూడిక తీసినట్లు అవుతుంది. అందులోని నీళ్లు కూడ శుభ్రపడతాయి. అంతేకాక మట్టిని త్రవ్వి తీసి, వినాయక విగ్రహన్ని తయారు చేయడం వల్ల దానిలోని ఔషధ గుణాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. ఒండ్రుమట్టిలో నానడం, శరీరానికి పట్టించడం మంచిదని ప్రకృతి వైద్యులు పేర్కొంటారు. ప్రకృతి చికిత్సలో భాగంగా ఒండ్రుమట్టిని వాడటం తెలిసిందే. అయితే పదిరోజుల పాటు పూజలు చేసిన వినాయక విగ్రహాన్ని పదకొండవ రోజున నీటిలో నిమజ్జనం చేయడం వెనుక ఒక ఆధ్యాత్మిక రహస్యం దాగి ఉంది. పంచ భౌతికమైన ప్రతి ఒక్క పదార్థం, అంటే పంచభూతాల నుంచి జనించిన సజీవ, నిర్జీవ పదార్థము మధ్యలో ఎంతో వైభవంగా, విలాసంగా గడిపినప్పటికీ అంతిమంగా మట్టిలో కలిసి పోవాల్సిందే కాబట్టి ప్రకృతి దేవుడైన వినాయకుడి విగ్రహాలను మట్టితోనే చేస్తారు. అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేసి, నైవేద్యాలు సమర్పించి నీటిలో నిమజ్జనం చేస్తారు. భక్తులు తమ ఇండ్లలో ప్రతిష్టించి పూజలు చేసే వినాయక విగ్రహలు మట్టితో చేసి, తొండం ఎడమ వైపుకు ఉండేలా ఉన్న విగ్రహన్ని ప్రతిష్టించి పూజాధికాలను చేసి నైవేధ్యారాదకునిగా పేరున్న వినాయకునికి ఇష్టమైన కుడుములు, మోదకం, లడ్డు వంటి పదార్థాలను సిద్ధం చేసి, ప్రతి రోజు నైవేద్యంగా సమర్పించాలి. ఇలా ఎన్ని రోజులు ఇంటిలో విగ్రహాన్ని ఉంచదలిచారో అన్ని రోజులు ఖచ్చితంగా మూడు పూటల నైవేద్యం సమర్పించవలసి ఉంటుంది. విగ్రహ నిమజ్జనం దృష్ట్యా ఖచ్చితంగా నదులు సముద్రాల వద్దకే పోనవసరం లేదు. తమ సమీపంలోని చెరువులు, కుంటలు, పిల్లకాలువలు, పారుచున్న నీటిలో లేదా శుభ్రంచేసిన బక్కెట్ నీళ్ళలో కూడా మట్టి విగ్రహాన్ని నిమజ్జనం చేసి చెట్ల పాదులకు వేయవచ్చు. దీంతో పర్యావరణాన్ని కూడా కాపాడిన వారవుతారు. భావితరాలను కాలుష్య కోరలకు గురిచేయకుండా జాగ్రత్త వహించవలసిన బాద్యత మనమీద ఉందని ఈ సందర్భంగా గుర్తుంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.



రవి కుమార్ సంతోజు
భడంగ్ పేట్

# లంబోదరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి- రఘునాథ్ యాదవ్



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** లంబోదరుడి ఆశీస్సులు తెలంగాణ ప్రజానీకం పై ఉండాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువనేత మారబోయిన రఘునాథ్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండప నిర్వహకుల ఆహ్వానం హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాములు గౌడ్,గోపాల్ యాదవ్,వంశీ వర్ధన్, వెంకటేశ్వర రెడ్డి,బాలింగ్ సురేష్ గౌడ్, విజేందర్ సింగ్, బండి భాస్కర్,చరణ్ రెడ్డి, భరత్ యాదవ్,రాజేష్ యాదవ్,కుమార్ సాగర్, కిరణ్ రెడ్డి,పవన్,జావేద్,సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని నిమజ్జనాల్లో జాగ్రత్తలు అవసరం

**- నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు**

**- గూడూరు రూరల్ సీఐ డి . దశరథరామారావు**



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** వినాయక చవితి సందర్భంగా ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాల నిమజ్జనం లో జాగ్రత్తలు వహించాలని గూడూరు రూరల్ సీఐ డి. దశరథ రామారావు గూడూరు రూరల్ ప్రజలకు, చిల్లకూరు మండలం ప్రజలకు ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక చవితి పండుగను ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని పలు కుడళ్ళ వద్ద విగ్రహాలు ఏర్పాటు చేసేవారు పోలీసు శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు వేడుకల్లో డీజే మరియు అశ్లీల డాన్సులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు తూపిలపాలెం సముద్రంలో నిమర్జనం కు వెళ్లే వాళ్లు పోలీసుల అనుమతులు తీసుకొని జాగ్రత్తగా వెళ్లి రావాలన్నారు. ఉత్సవ కమిటీ దారులు నిబంధనలను పాటిస్తూ జాగ్రత్తలు తీసుకుంటూ దీనికి అనుగుణంగా నిర్వాహకులు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఉత్సవ నిర్వాహకులు, మండపాలు ఏర్పాటు చేసేవారు కచ్చితంగా పోలీసుల అనుమతుల కోసం వారు అందించే నమూనా దరఖాస్తుపై ఉత్సవ కమిటీ పేరు, విగ్రహం పెట్టే ప్రదేశం, తేదీ, విగ్రహం ఎత్తు, నిమజ్జనం తేదీ, ఊరేగింపు తేదీ, నిమజ్జనం చేసే ప్రదేశం అందులో స్పష్టంగా నమోదు చేయాలన్నారు. మున్సిపల్, పంచాయతీ, ఫైర్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ శాఖ నుంచి ముందుగా పొందిన అనుమతి పత్రాలతో పాటు అన్ని వివరాలు ఉన్న అర్జీని అందించాలని వెల్లడించారు. పండుగ రోజు నుంచి పూర్తయ్యే వరకు జరిగే ఈ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరుగకుండా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తగా పాటించాలని పోలీస్ రూరల్ సీఐ డి.దశరథ రామారావు తెలిపారు.
నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పోటాపోటీగా సాగిన వేలంపాట

**- ధర 45 వేలు పలికిన వినాయకుని లడ్డూ**

**- లడ్డు దక్కించుకున్న దుగ్గన అఖిల్ కుమార్ యాదవ్, మధుసూదన్ యాదవ్**



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** గూడూరు పట్టణంలోని దిగువ వీరారెడ్డిపల్లి గణేష్ ఉత్సవాల్లో ఈసారి వేలంలో లడ్డూ దక్కించుకున్నారు.

నువ్వా. నేనా. అన్నట్టు పోటాపోటీగా లడ్డు వేలం పాట పోటాపోటీగా సాగింది. గురువారం వినాయకుని ఉత్సవాల్లో భాగంగా వినాయకుని లడ్డు వేలం పాట పోటాపోటీగా సాగింది. దిగువ వీరారెడ్డిపల్లి గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో లడ్డు వేలంపాటతో దుగ్గన అఖిల్ కుమార్ యాదవ్ మరియు నాలి మధుసూదన్ యాదవ్ 45 వేల ఒక్క రూపాయికి లడ్డు సాధనం చేసుకున్నారు. గూడూరు పట్టణంలోని దిగువ వీరారెడ్డిపల్లి గణేష్ ఉత్సవాలు అంటే. ముందుగా గుర్తుకు వచ్చేది లడ్డూ. ప్రతి ఏడాది నిమజ్జనం రోజున దిగువ వీరారెడ్డి పల్లి లో లడ్డూను దక్కించుకునేందుకు పోటాపోటీగా వేలం పాట సాగుతుంది. దాంతో వినాయకుని లడ్డూ వందలు కాదు..వేలు కాదు..ఏకంగా లక్ష పలుకుతుంది. ప్రతి ఏటా ఈ లడ్డూ ధర రికార్డులను చెరిపేసుకుంటూ పోతుంది. ఈ క్రమంలో 2023లో కూడా దిగువ వీరారెడ్డి పల్లిలో గణేశ్ లడ్డూ ధర 45 వేల రూపాయలు ఏకంగా అమ్ముడు పోయింది. గూడూరు పట్టణంలోని దిగువ వీరారెడ్డిపల్లి గణేశ్ ఉత్సవాల్లో వినాయకుని లడ్డూను రూ. 45 వేల రూపాయలకు దుగ్గన .అఖిల్ కుమార్ యాదవ్, నాలి. మధుసూదన్ యాదవ్ 45 వేల రూపాయలకిలడ్డు దక్కించుకున్నారు. లడ్డూ కోసం స్థానికులు, స్థానికేతరులు పోటీపడడంతో.వేలం పాట జోరుగా సాగింది. స్థానికులు, ప్రజలు వేలంలో పాల్గొనడంతో పాట రసవత్తరంగా సాగింది. చివరికి వినాయకుని లడ్డూనుదుగ్గన .అఖిల్ కుమార్ యాదవ్, నాలి. మధుసూదన్ యాదవ్ 45 వేల రూపాయలకిలడ్డూ నుదక్కించుకున్నారు.

# శ్రీ లక్ష్మీ మోటార్స్ మల్టీ బ్రాండ్ షోరూం ప్రారంభించిన ఎంపీపీ

**- యువత వారి కాళ్లపై వారు నిలబడాలి : సర్పంచ్ గీతాభాగ్యరెడ్డి**



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్ )** యువత అన్ని రంగాల్లో రాణిస్తున్న సమయంలో ఒకరి చేతి కింద పని చేయకుండా వారి కాళ్లపై వారు నిలబడి 10 మందికి ఉపాధి కల్పించాలని మేడ్చల్ మండల డబిల్ పూర్ గ్రామ సర్పంచ్ వీర్లపల్లి గీత భాగ్యరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మండల ఎంపీపీ వీర్లపల్లి రజితరాజమల్లారెడ్డితో కలిసి డబిల్ పూర్ గ్రామానికి చెందిన జింకల నరేష్ ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ మోటార్స్ షోరూమ్ ను సోమవారం ఎంపీపీ సమక్షంలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ వీర్లపల్లి రజితరాజమల్లా రెడ్డి మాట్లాడుతూ యువతకు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అనేక సంక్షేమ పథకాల ద్వారా వారి ఉన్నతి కోసం కృషి చేస్తున్నారని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీర్లపల్లి రాజమల్లారెడ్డి, భాగ్యరెడ్డి, సార శ్రీనివాస్ గౌడ్, రింకు, రాజశేఖర్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, పెర్క మల్లేష్, రామోదర్ రెడ్డి, రాజశేఖర్, బలరాం చారీ, సత్తి, అనిల్, ప్రవీణ్, సంపత్, సుమిత్, రాకేష్, శివాజీ, శివ, నిఖిల్, శేఖర్ లతో పాటు పలువురు యువకులు పాల్గొన్నారు.



# నకిలీ రైల్వే డిఎస్పి అరెస్ట్

**- పోలీస్ డ్రస్‌తో హల్‌చల్ -ఉద్యోగాలు ఇప్పిస్తానని 30 లక్షలు ఘరానా మోసం**

**- కేసును చేదించిన వన్ టౌన్ సీఐ హజరత్ బాబును - ప్రత్యేకంగా అభినందించిన గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి**

**నెల్లూరు బ్యూరో(ప్రశ్న న్యూస్)** అతడో నకిలీ ఖాకీ. వేసేది డిఎస్పి ఖాకీ నాకు పెద్దలు తెలుసు, వాళ్లు తెలుసు వీళ్లు తెలుసు. తనదసలు హైరేంజ్ అంటూ బిల్డప్ ఇస్తాడు. అధికారుల ఊరూ పేరు ఇతర హెూదాలతో సహా చెప్పి నమ్మబలికేస్తాడు. దర్జాగా సెటల్మెంట్లు చేస్తాడు. ఉద్యోగం రాలేదు కానీ ఏకంగా రైల్వే డీఎస్పీ అయ్యాడు. ఏంచక్కా యూనిఫామ్ వేసుకుని పోలీసు ఐడీతో రైల్వే డీఎస్పీగా దర్జాగా చలామణి అవుతూ. ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ. నకిలీ పాస్ బుక్కులు. సెటిల్మెంట్లు చేస్తున్నాడు..ఇలా కొన్ని సంవత్సరాలుగా మోసం చేస్తున్నా. గురుడు నేటికి గూడూరు వన్ టౌన్ పోలీసులకు పట్టుబడ్డాడు. తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలో నకిలీ రైల్వే డిఎస్పి ని పోలీసులు అరెస్ట్ చేశారు. ఒంగోలు ప్రాంతానికి చెందిన మందా నాగరాజు అనే వ్యక్తి తాను రైల్వే డిఎస్పి నని రైల్వే శాఖలో టిసి, క్లర్క్ ఉద్యోగాలు ఇప్పిస్తానని పలువురు వద్ద నుండి సుమారు 30 లక్షల వరకు వసూళ్లకు పాల్పడ్డాడు.. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు నిఘా పెట్టి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నకిలీ ఐడి కార్డులు, పోలీస్ యూనిఫామ్, ల్యాప్ టాప్ ,విలువైన మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం గూడూరు డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నిందితుడు నాగరాజు పాత నేరస్తుడని.. ఈజీగా డబ్బు సంపాదించాలన్న ఆలోచనతో నకిలీ డీఎస్పీ అవతారం ఎత్తి ఉద్యోగాల పేరిట పలువురిని మోసం చేశాడని అన్నారు.. అతని పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన రమేష్ అనే వ్యక్తిని కిడ్నాప్ చేసి 10 లక్షల రూపాయలు ఇవ్వకుంటే ఎన్ కౌంటర్ చేస్తానని బెదిరించడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడిందని అన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని క్షుణ్ణంగా విచారణ చేపట్టడంతో నకిలీ డీఎస్పీ బాగోతం బట్టబయలైంది. నిరుద్యోగులు ఉద్యోగాల కోసం మాయ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈకేసు ను త్వరితగతిన చేదించి ప్రతిభ చూపిన గూడూరు వన్ టౌన్ సిఐ జి హజరత్ బాబు ను డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి ప్రత్యేకంగా



అభినందించారు. ఇలాంటి నకిలీ పోలీసులతో తస్మాత్ జాగ్రత్త. అమాయకంగా ప్రతి ఒక్కరినీ నమ్మేసి. మీ వివరాలు చెప్పి ఇరుక్కుపోకండి. సమస్య పరిష్కారం జరగక పోగా. మీరే ఎదురు సమస్యల్లో చిక్కుంటారు జాగ్రత్త అని డీఎస్పీ హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి నకిలీ పోలీసులపై జాగ్రత్తగా ఉండాలని నమ్మి మోసపోవద్దని వారి చేతుల్లో మోసపోయి జీవితాలు నాశనం చేసుకోవద్దు అని తెలిపారు.

# సునీత రెడ్డికి టికెట్ ఇస్తేనే పార్టీలో ఉంటాం

## తునికి ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి..!!



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) నర్సాపూర్ నియోజకవర్గంలో మంచి పేరు సంపాదించి ప్రజాదరణ పొందిన సునీత లక్ష్మారెడ్డికి అధిష్టానం ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని సీనియర్ టిఆర్ఎస్ నాయకుడు, తునికి ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి తెలిపారు. ఈసారి ఎన్నికల్లో సునీత రెడ్డికి టికెట్ కేటాయిస్తేనే పార్టీలో ఉంటామని లేదంటే పార్టీ నుంచి వెళ్ళిపోతామని తెలిపారు. 2019లో కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్ పార్టీలోకి వచ్చినప్పుడు అధిష్టానం టికెట్ ఇస్తామని హామీ ఇవ్వడంతోనే పార్టీలోకి వచ్చిందని తెలిపారు. ప్రజల్లో ఎంతో ఆదరణ ఉన్న సునీత లక్ష్మారెడ్డి కె టికెట్ కేటాయిస్తే భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజల్లో సునీత రెడ్డి పై ఉన్న అభిమానమే గెలిపిస్తుంది అన్నారు. అధిష్టానం తక్షణమే టికెట్ ఇవ్వాలని కోరారు.

# మహిళా బిల్లు ప్రవేశపెట్టినందుకు సాగతిస్తున్నాం.

## 30 సంవత్సరాల మాదిగల చిరకాల కోరిక ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కూడా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలి..?

## ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్ర ప్రభాకర్



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా ఈరోజు పార్లమెంట్లో మహిళా బిల్లు ప్రవేశపెట్టినందుకు సాగతిస్తున్నాం అన్ని, ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ మాదిగ అన్నారు, ఈ సందర్భంగా కొల్చారం మండల రంగంపేట అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన మాట్లాడుతూ, పార్లమెంట్లో మహిళా బిల్లు ప్రవేశపెట్టినందుకు స్వాగతం పలుకుతున్నాం అన్నారు దేశంలో ఉన్న మహిళలకు 33% శాతం రిజర్వేషన్లు కల్పించడం హర్షం వ్యక్తం చేస్తున్నాం అన్నారు, 33% శాతం రిజర్వేషన్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీమహిళలకు,80%శాతంప్రాతన్యతకల్పించాలన్నారు,ఆరోజు బాబాసాహెబ్ అంబేద్కర్ మహిళలు చట్టసభలోకి రావాలి ఆకాశంలో సగభాగం మహిళలదే అన్నాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ఫలం అన్నారు,మా తెలంగాణ ముద్దుబిడ్డ కల్వకుంట్ల కవితక్క పోరాటం ప్రపంచ మహిళ దినోత్సవం నాడు చేసిన పోరాట ఫలితమే ఈ దేశంలో ఉన్న మహిళలకు గౌరవ కారణము మేము మహిళా బిల్లును సాగతిస్తున్నాం మోడీ ,మా మాదిగలకు ఇచ్చిన మాట ఏ చెత్తబుట్టల ఏసవయ్యా బిజెపి పార్టీ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ఎస్సీ, ఎబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కలిగిస్తా నంటివి విదేశాల్లో పర్యటనలో మరిచి వస్తివా నువ్వు కూర్చున్న సింహాసనం వెనక ఎవరున్నారు తెలుసుకో ఎంపీల సంఖ్య అధికంగా ఉంటేనే కదా, ఎంపీలను గెలిపించింది ఓటర్లు కదా,మా తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిండు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసింది నీకు గుర్తుకు, వస్తలేదా, ఏబిసిడి వర్గీకరణ చెయ్యకపోతే వచ్చే ఎన్నికల్లో మాదిగ మాదిగ ఉపకులాల ఆగ్రానికి గురికాక తప్పదని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రోళ్ల సంజీవయ్య, పెద్దలిగన్నగారి కిష్టయ్య చిన్నగారి ముర్షత్, పి ఎల్ నాగయ్య, పుర్ర మల్లయ్య, పెంటయ్య, బాల్లయ్య, పుర్ర మహేష్, గంగరాములు, ప్రతాప్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నందమూరినగర్లో అన్నదానం, హాజరైన నివేదిత, పాండు యాదవ్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ఆరో వార్డులోవందకు పైగా వినాయక మండపాలు ఏర్పాటు చేశారు నిర్వాహకులు.ప్రతి మండపంలో ఓప్రత్యేకత ఉందంటున్నారు దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న వారసులు నివేదిత.నాగపూర్ హైవే కి అనుకొని ఉన్న నందమూరి నగర్ వాసులు ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఈరోజుస్థానిక మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్,నివేదిత హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే నిర్వాహకులుఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో ఇరువురు పాల్గొని విచ్చేసి భక్తులకు అన్నదానం చేశారు.నివేదితమాట్లాడుతూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రజానీకం ఎప్పుడూ సంతోషంగా ఉండాలని, అలాగే అష్టైశ్వర్యాలతో ఉండే టట్లు ప్రధమ దైవం అయిన అఘననాథున్ని కోరుకున్నట్లు తెలిపారు.పాండు యాదవ్ మాట్లాడుతూ సిఎం కేసిఆర్ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలేప్రజలను ఐశ్వర్యవంతులను చేసిన విషయం తెలంగాణ రాష్ట్ర ప్రజలు మర్చిపోరన్నారు.భవిష్యత్తులో ముచ్చటగా మూడోసారి బిఆరెఎస్ ప్రభుత్వం కొలువు దిరుతుందన్నారు .ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి వివేకానంద స్వామి వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీభాస్కరరెడ్డి,బోయిన్పల్లి మార్కెట్ కమిటీ సభ్యులు గౌతం జైన్, బిఆరెఎస్ సినియర్ నాయకులు సదానంద్ గౌడ్,శ్రవణ్ కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దలు చేసిన సేవలు మరువరాదు



ధర్పల్లి(ప్రశ్న న్యూస్)నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పూర్వం పెద్ద మనుషులు వారి సేవలను కొనియాడుతూ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ వారందరిని సన్మానించడం జరిగింది ఇలా ప్రతి సంఘంలో పూర్వ పెద్ద మనుషుల సేవలను స్మరించుకుంటూ వారిని సన్మానిద్దాం మన ముదిరాజుల ఐక్యత కాపాడుకుందాం అని ఇప్పటి అధ్యక్షులు కర్రోల్ల గోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో శాలువాలు కప్పి మెమొంటోలు అందించారు ఈ కార్యక్రమంలోఉపఅధ్యక్షులు జనగామ గణేష్ , సుంచ పెద్ద బాలయ్య,కర్నాల బాలయ్య,గడ్డి నారాయణ, గడ్డి పెద్ద నర్సయ్య,కుప్ప బొర్రన్న,ఇదుల్ల చిన్న ఆశన్న కర్రోల్ల పెద్ద చిన్నయ్య,గిర్నీలా కిషన్,దుబాక గంగారాం,వెల్డర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం తెలంగాణ వైపు చూస్తుంది

## దేశానికి ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ..!!

## మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టలేనన్ని పథకాలను మన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అన్ని రాష్ట్రాలకు ఆదర్శవంతంగా నిలుస్తుందని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం పాపన్నపేట మండల పరిధిలోని శానాయిపల్లి, డాక్యా తండా గ్రామాల్లో పంచాయతీ భవనాలు, జయపురంలో అంగన్వాడి భవనం ప్రారంభించారు. జయపురంలో ఎస్సీ కమ్యూనిటీ భవనం, బీసీ ముదిరాజ్ కమ్యూనిటీ భవనాల పనులకు శంకుస్థాపన చేశారు. గాంధార్పల్లిలో ఈ పంచాయతీ భవనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడారు. గత పాలకుల అనాలోచన ధోరణి వల్ల మన రాష్ట్రం అభివృద్ధి చెందలేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో తీసుకు వెళుతున్నట్లు వివరించారు. అన్ని వర్గాల ప్రజలకు పథకాల ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అన్నారు. దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి దళితుల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు వివరించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి మంచి నీటిని అందజేస్తున్నట్లు చెప్పారు . రైతు సంక్షేమానికి ప్రాధాన్యతలతో ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా పథకాలను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు తల్లిదండ్రులు ఇబ్బందులు పడకుండా షాదీ ముబారక్ , కళ్యాణ లక్ష్మి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత భారాస ప్రభుత్వం అన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు,తండాలు, మదర గ్రామాలు పంచాయతీగా ఏర్పాటు చేసినట్లు వివరించారు. జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు రూ.180 కోట్లు మంజూరయ్యాయని, త్వరలో ఈ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. వారి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. అనంతరం పాపన్నపేటలోని మంజీరా గార్డెన్ లో ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు సోములు, మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, పాపన్నపేట మార్కెట్ కమిటీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఏడుపాయల చైర్మన్ బాల గౌడ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# నాలుగు దశాబ్దాల క్రితమేమహిళా బిల్లు పై గళం విప్పినఎన్టీఆర్ ముప్పిడి



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న బాలంరాయ్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు బోయిన్పల్లి మాజీ ఏఎంసీ ఛైర్మన్ ముప్పిడి గోపాల్.ఆయన మాట్లాడుతూతెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత నేత సిఎం నందమూరి తారక రామారావు నాలుగు దశాబ్దాల క్రితమే పార్లమెంటు లో మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ హౌస్ లోటిడిపి ఎంపి లు ద్వారా వాణి వినిపించిన విషయాన్ని గుర్తు చేశారు.అదిగాక స్థానిక సంస్థల్లో, కమిటీల్లో కూడా మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేసిన మొట్టమొదటిసిఎం కేవలం నందమూరి తారక రామారావు అన్నారుముప్పిడి గోపాల్.అదే విధంగాఆయన చేసిన సంస్కరణల్లో ముఖ్యమైనది పెదనిరుపెదలు గుర్తు పెట్టుకున్న విషయం చౌక ధరల దుకాణంలో రెండు రూపాయలకు"కిలో"బియ్యాన్ని సికింద్రాబాద్ తుకారాంగేట్లో ప్రారంభించారు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు.ఇదేకాదుఎన్నో పథకాలు అమలు అయ్యేలా ఆంధ్రప్రదేశ్ శాసనసభ లో చట్టబద్ధత కల్పించారు.ముఖ్యంగా బిసిల విషయంలోకూడా అన్నగారు తీసుకున్న నిర్ణయం నాభూతో,నా భవిష్యత్ అంటూ కొనియాడారు.అన్నగారి హయాంలో గ్రామపంచాయతీలో విధానంలో తీసుకున్న నిర్ణయాలే నేటికీ అమలౌవుతున్నాయి అంటే టిడిపి పుణ్యమే, ప్రస్తుతం పాలకులు తీసుకునే నిర్ణయాలుపరిషాన్ తప్ప, పనికి వచ్చేవి కావన్నారు.అలాగే పద్నాలుగు సంవత్సరాలు ఉద్యమం చేస్తే ఓ సరికొత్త రాష్ట్రం ఆవిర్భావించింది.మూడు దశాబ్దాల పోరాటంలో మహిళా బిల్లు ఆమోదించారు.మూడున్నర దశాబ్దాల పాటు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వర్గీకరణ బిల్లు కోసం దళితులు పోరాటాలు చేపడుతుంటే కేంద్రానికి కానరాదు.ఇదే ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వేంటనే బిల్లుఆమోదంతెలుపుతామన్నారు.కానీ ఇప్పటి వరకు ప్రస్తావన లేదు, చిత్తశుద్ధి లేనిపార్టీలు ప్రమాణం చేస్తే పరిస్థితులు ఇదే విధంగా ఉంటాయి, భవిష్యత్తులో ప్రజలు గట్టి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు ముప్పిడి గోపాల్.ఈ కార్యక్రమంలో విఘ్నేష్,టింకు,శ్యాం యాదవ్,మహేష్,రాకేష్,సోనా,దర్గ రవి కుమార్, నరేష్,వేణుగోపాల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధరణ చూసి ఓర్వలేకనే బాబు అరెస్ట్

- జగన్‌పాలనలో ఏ ఒక్కరికీ లేని సంతోషం
- చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు జాతీయ స్థాయిలో నిరసన వెల్లువ
- 2024లో రానున్నది టీడీపీ ప్రభుత్వమేనని చెప్పిన మాజీ మంత్రి నారాయణ



నెల్లూరు(ప్రశ్న న్యూస్) వైసీపీ ప్రభుత్వం సాగిస్తున్న అరాచకపాలనకు త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని మాజీ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు టీడీపీ జిల్లా కార్యాలయం వద్ద టీడీపీ నేతలు నిర్వహిస్తున్న రిలేనిరాహారదీక్షలో నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నారాయణ మాట్లాడారు. రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా జగన్ పాలనలో సంతృప్తికరంగా లేరని వ్యాఖ్యానించారు. చంద్రబాబు అరెస్ట్‌ను జాతీయ స్థాయిలో అందరు ఖండిస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధికి బాటలు వేసిన చంద్రబాబు గొప్పదనం అలాంటిదని చెప్పారు. నియంతపాలన సాగిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇకనైనా నిజానిజాలు తెలుసుకోవాలని హితవు పలికారు. త్వరలోనే చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని తెలిపారు. 2024లో జరగనున్న ఎన్నికల్లో టీడీపీ విజయడంకా మోగించడం ఖాయమని నారాయణ చెప్పారు. అనంతరం రిలేనిరాహారదీక్షలు చేస్తున్న టీడీపీ శ్రేణులకు కూల్‌డ్రింక్స్ అందజేసి దీక్షను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నియోజవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా, నగర అధ్యక్షుడు మామిడాల మధు, మాజీ జెడ్పీటిసి విజేత రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనురాధ ,తెలుగు యువత అధ్యక్షడు తిరుమలనాయుడు ,టీడీపీ ముఖ్యనేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మన సత్తా చూపాలి, శీతాకాల సమావేశాల్లో బిల్లు ఆమోదం కావాలి కిషన్ మాదిగ



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)కల్లబొల్లి మాటలతో దళిత సమాజాన్ని ఎదగకుండా అడ్డుపడుతుంది ఎవరు.మూడున్నర దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ పోరాటానికి ఈ శీతాకాల సమావేశాల్లోనే బిల్లు ఆమోదుతేనే దళిత ముద్దు బిడ్డల్లో ఆనందం రెట్టింపు అవుతుంది.కేంద్రక్యాబినెట్ నిన్న మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలుపడంతో,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు, జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపుతో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం గత కొన్నేళ్లుగా పోరాటాలు చేపడుతున్న ప్రాంతీయ, జాతీయ పార్టీలు చిత్తశుద్ధితో వ్యవహరించపోవడం వల్ల జాతికి అన్యాయం జరుగుతుందన్నారు, మరో మూడు రోజులు మాత్రమే పార్లమెంటు సమావేశాలు ఉన్నందున , ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయాల్సిన సమయంఆసన్నమైంది.ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ , ఎంఎస్ఎఫ్, ఎంఎంఎస్, విహెచ్పీఎస్ అనుబంధం సంఘాల నాయకులు, కార్యకర్తలు రోడ్లపై ధర్నాలు, రాస్తారోకోలు ర్యాలీలు నిర్వహించాలని,అదేవిధంగా పోలీసులు అరెస్టు చేసే అవకాశం లేకపోలేదు అందరూ ఐక్యతతో ఉద్యమాన్ని ఉధృతం చేయాలని మందకృష్ణ మాదిగ పిలుపు ఇచ్చారు.నిన్న లోయర్ ట్యాంక్ బండ్ పై ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద కంటోన్మెంట్ నియోజకవర్గం ఇన్చార్జ్ ఇటుక కిషన్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్నాయకులు ధర్నా నిర్వహించారు.ఇటుక కిషన్ మాదిగ మాట్లాడుతూ ఎన్డీయేప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే వర్గీకరణ బిల్లు రేపు హౌస్ లో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ ధర్నా కొనసాగించారు.బిజెపి పార్టీ మా ప్రభుత్వం వస్తేవందరోజుల్లోనే వర్గీకరణ బిల్లు ఆమోదిస్తామని వెల్లడించారు.ఇప్పుడు కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం వచ్చి తొమ్మిది ఏళ్లు గడుస్తున్నా, ప్రతి పార్లమెంటు సమావేశాల్లో బిల్లు ప్రస్తావన రాకపోవడం పై ఢిల్లీ పెద్దలునమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు.కేంద్రం ఇదే ధోరణితో వ్యవహరిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు.రేపు జరగబోయేసార్వత్రిక ఎన్నికల్లోకేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు గట్టి బుద్ధి చెప్పి, గద్దెదింపుతారు దేశంలో ఉన్నకోట్లాది దళిత బిడ్డలు.అలాగే రేపటి పార్లమెంటు సమావేశాల్లో బిఆరెఎస్ ఎంపీ లు హౌస్ లోవర్గీకరణ అంశం లేవనెత్తాలని,లేని పక్షంలో గల్లీలో తిరగనివ్వం అంటూ హెచ్చరిస్తున్నారుకంటోన్మెంట్ నియోజకవర్గం ఇన్చార్జ్ ఇటుక కిషన్ మాదిగ.గత మూడున్నర దశాబ్దాల పాటు పోరాటం చేస్తూ ప్రాణాలు సైతం జాతికి అంకితం చేసిన గొప్ప దళిత ముద్దు బిడ్డలు ఎందరో , ఇప్పటికైనా పాలకులు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది.వారి సమాధానం హౌస్ లో బిల్లు రూపంలో ఆమోదం తెలుపుతే చాలని ఇటుక కిషన్మాదిగ పేర్కొన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీలో

# శాంతియుతంగా నిరసన




డిచ్పల్లి(ప్రశ్న న్యూస్) తెలంగాణ యూనివర్సిటీలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందిని రెగ్యులరైజేషన్ చేయాలి ఎన్ ఎస్ యు ఐ. గత 5 రోజులుగా యూనివర్సిటీలో ఉన్న బోధనేతర సిబ్బంది ఏదైతే వారి న్యాయబద్ధమైన డిమాండ్ రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నారో వారికి మద్దతుగా నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ ఎస్ యు ఐ) యూనివర్సిటీ అధ్యక్షుడు కే.శ్రీశైలం మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీలో బోధనేతర సిబ్బందిని రెగ్యులరైజేషన్ చేయాలని అదేవిధంగా పదోన్నతులు కల్పించాలని తెలంగాణ యూనివర్సిటీ ఎన్ ఎస్ యు ఐ తరఫున బోధనేతర సిబ్బందికి సంఘీభావం తెలియజేస్తున్నాను.ఎందుకంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను దృష్టిలో ఉంచుకొని వీళ్ళని రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాము. ఇచ్చిన హామీలను కేవలం నీటి మీద రాతలు రాసినట్లు కాకుండా వీరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాను. కాబట్టిఈ సమస్యను మానవత దృక్పథంతో చూసి పరిష్కరిస్తారని అదేవిధంగా ఈ అంశాన్ని సీఎం దృష్టికి స్థానిక ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులు మానవీయ కోణంలో సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎన్ ఎస్ యు ఐ తరపున కోరుతున్నాను.ఎందుకంటే మన రాజ్యాంగంలో ఆర్టికల్ 39 ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి, కానీ ఈ బోధనేతర సిబ్బందికి ఇవ్వడం లేదు కావున వీరికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి, అలాగే వీరిని తక్షణమే రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తున్నాను.అంటే సమాన పనికి సమాన వేతనం ఇస్తే వీళ్ళ జీవితాల్లో వెలుగులు నిండుతాయి.ఎందుకంటే చాలీచాలని జీతాలతో వీళ్ళు యూనివర్సిటీకి ఎనలేని సేవ చేస్తూ దీనిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు, కాబట్టి దీనిపై యూనివర్సిటీ అధికారులు అదే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు సానుకూలంగా స్పందించాలని మేము కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు మహేష్, రాజేందర్, శివకుమార్, బోధనేతర సిబ్బంది చౌహాన్, రమేష్, సుధీర్, నవీన్, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల పట్ల ఎందుకు ఇంత వివక్ష



డిచ్పల్లి(ప్రశ్న న్యూస్) తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మహిళల రిజర్వేషన్ బిల్లుపై బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ బిల్లు రావడం శుభ సూచకం కానీ ఈ బిల్లులో ఓబీసీ వర్గానికి చెందిన వారికి వారి జనాభాకు తగ్గట్టు రిజర్వేషన్ కల్పించకపోవడం ఆ శుభ పరిణామం ,అనుమానస్పదం, అప్రజ స్వామికమైన ,కుట్రపూరితం, వివాదాస్పదం ,ఓబీసీ వర్గానికి ఇప్పటికే రాజకీయంగా న్యాయపరంగా అంటరానివాళ్ళగా ఉంచుతూ ఇప్పుడు ఓబీసీ వర్గానికి చెందిన మహిళల పట్ల ఎందుకు ఇంత వివక్ష, దేశంలో ఉన్న ప్రతి జాతీయ ప్రాంతీయ రాజకీయ పార్టీ కూడా ఓబీసీ మహిళా రిజర్వేషన్ల పట్ల స్పష్టమైన వైఖరి తెలియాలని డిమాండ్ చేస్తున్నాం, అదేవిధంగా ఈ దేశంలో ఉన్న అధికార ప్రతిపక్ష పార్టీలన్నీ కూడా బీసీ రాజకీయ ర బిల్లును ఈ పార్లమెంట్ సమావేశంలో పెట్టి ఆమోదించాలి అని చెప్పి డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కార్యదర్శి కృష్ణ ప్రకాష్, ఆదర్శ్, శ్రీనిత్ తదితరులు పాల్గొన్నారు

ప్రజాప్రశ్న



# చంద్రబాబు అరెస్ట్ ను తీవ్రంగా ఖండించిన బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) టీడీపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తీవ్రంగా ఖండించారు.బీజేపీ ప్రభుత్వం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు.ఎవరైనా సరే రాజకీయంగా ఎదుర్కోవాలి కానీ ఇలాంటి అక్రమ కేసుల్లో ఇరికించడం తగదని ఆయన అన్నారు.చంద్రబాబు పై గతంలో అనేక కేసులు పెట్టిన ఏది రుజువు కాలేదు, కక్ష సాధింపు ధోరణితో అక్రమ కేసులు బనాయించి అరెస్టులు తెగబడుతున్నారు. న్యాయస్థానం లో న్యాయం జరుగుతుంది అని,రానున్న కాలంలో బీజేపీ కి ప్రజలే బుద్ధి చెబుతారు అని అన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకై ఉక్కు రక్షణ యాత్ర జయప్రదం చేయాలి

**అరకులోయ :** అరకులోయ మండల కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ,విశాఖపట్నం లో ఉన్న స్టీల్ ప్లాంట్ ను అమ్మేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్ణయించింది. తెలుగు ప్రజలు పోరాడి 32 మంది ప్రాణ త్యాగాలతో 16 వేల మంది రైతులు 22 వేల ఎకరాల భూములు త్యాగం ఫలితంగా ఈరోజు లక్షల మంది ఉపాధి పొందుతున్నారు. అటువంటి ఉపాధి ఇచ్చే స్టీల్ ప్లాంట్ ను పోస్కో కంపెనీకి కట్టబెట్టాలని ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఈ ప్రాంత ప్రజలు గత వెయ్యి రోజులపాటు పోరాడుతున్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం వైఖరిలో మార్పు లేదు ప్రభుత్వ రంగ సంస్థలను లాభాల బాటలో నడిపించి ప్రజల కు ఉపాధి కల్పించడం ఈ కేంద్ర ప్రభుత్వానికి ఇష్టం లేదు, మన రాష్ట్రంలో ఉన్న ప్రధాన పార్టీలన్నీ కేంద్ర ప్రభుత్వంతో ప్రత్యక్ష పోరాటానికి అంగీకరించడం లేదు ప్రజల జీవితంతో చెలగాటం ఆడుతూ ఓట్ల కోసం రాజకీయ లబ్ధి కోసం పైపైకి స్పందిస్తూ నరేంద్ర మోడీకి సాగిలపడుతున్నారు. దేశంలోని ప్రైవేట్ రంగంలో సహా అన్ని స్టీల్ ప్లాంట్లకు సొంత ఘనులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం ,మన విశాఖ స్టీల్ ప్లాంట్ కు మాత్రం సొంతగనులు కేటాయించడం లేదు. మరోపక్క విదేశాల నుండి దిగుమతి చేసుకున్న ముడి సరుకులు అన్లోడ్ చేయకుండా పక్కనే ఉన్న అదానికి చెందిన గంగవరం పోర్టు విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఇబ్బందులు పెడుతూ పెనాల్టీలు విధిస్తుంది. ప్లాంట్ లోని కీలకమైన ఆక్సిజన్ ప్లాంట్ ను ప్రైవేట్ పరం చేస్తున్నారు మొత్తం ప్లాంట్ విలువను తగ్గించి కారుచౌకగా తమ కార్పొరేట్ కంపెనీలకు ధారదత్తం చేస్తున్నారు. ఇప్పటికే 1400 ఎకరాల స్టీల్ భూమిని గంగవరం పోర్టుకు ఇచ్చేశారు. కుట్ర చేసి దేశ ప్రజలకు ఉపాధి లేకుండా స్టీల్ రేట్లు పెంచడానికి తీవ్రంగా కృషి చేస్తుంది నరేంద్ర మోడీ ప్రభుత్వం .సిపిఎం పార్టీ ఉత్తరాంధ్ర బైక్ యాత్ర స్టీల్ ప్లాంట్ రక్షణకు మరింత విస్తృతమైన మద్దతు పొందడానికి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం ,అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాలు మీదుగా ఈ యాత్ర కొనసాగుతుంది స్టీల్ ప్లాంట్ రక్షణకు యువతి యువకులు మేధావులు ప్రతి ఒక్కరు ఈ యాత్రను జయప్రదం చేయాలని కోరారు ఈ పోస్టర్ ఆవిష్కరణలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు మండల నాయకులు కే. మగ్గన్న జి .బుజ్జిబాబు టి.జోషి, సిహెచ్ .గురుమూర్తి పాల్గొన్నారు



# కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

:బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) సత్యా నగర్, రవీందర్ రెడ్డి నగర్,లక్ష్మీ శ్రీకాంత్ నగర్ కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అని ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు.రామంత పూర్ డివిజన్ పరిధిలోని సత్యా నగర్ లో కాలనీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అని తాను ఎల్లప్పుడు అందుబాటులో వుంటా అని కాలనీలో ప్రధాన సమస్య ఐనా డ్రైనేజీ మరియు సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తా అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు,కాలనీల అధ్యక్షులు సాగర్,రవీందర్ రెడ్డి,కృష్ణ రెడ్డి,సీతమ్మ,సుగుణ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సఫాయి కర్మ చారీల ఆర్థికాభివృద్ధికి అధికారులు చర్యలు చేపట్టాలి

## - జాతీయ సఫాయి కర్మ చారీ కమిషన్ వైస్ చైర్ పర్సన్ అంజన పన్వార్



**నాగర్ కర్నూల్** సఫాయి కర్మచారీలు సామాజికంగా, ఆర్థికంగా అభివద్ధి చెందేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో వారి సంక్షేమానికి కృషి చేయాలని జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ వైస్ చైర్ పర్సన్ అంజన పన్వార్ కోరారు.బుధవారం నాగర్ కర్నూలు పట్టణంలోని తిరుమల ఫంక్షన్ హాల్ లో వివిధ శాఖల జిల్లా అదికారులు, సఫాయి కర్మాచార్యులు, కాంట్రాక్టర్లు తదితరులతో కలిసి ఆమె సమీక్షించారు. మున్సిపాలిటీలు, నగరపంచాయతీలు, గ్రామ పంచాయతీల స్థాయిలో పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాల పురోగతిని కార్మికులతో అడిగి తెలుసుకున్నారు. సాంఘిక సంక్షేమం, పంచాయతీరాజ్, మున్సిపల్, వైద్య ఆరోగ్యం, బ్యాంకింగ్, విద్య, కార్మిక, పోలీస్ తదితర శాఖల అధికారులతో చర్చించారు. అసమానతలు లేకుండా సఫాయి కార్మికులు అన్ని విధాలా ఎదిగేందుకు వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచడంతో పాటు జీవన ప్రమాణాలు పెంచేందుకు సమష్టిగా కృషి చేయాలన్నారు. దేశానికి, సమాజానికి పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలను గుర్తించి వారికి సుస్థిర ఉపాధి, ఆరోగ్య భద్రత కల్పనకు చర్యలు చేపట్టాలన్నారు. రుణ సదుపాయాలతో పాటు పనిచేసే చోట భద్రత కల్పించేలా ఆధునిక పరిజ్ఞానంతో కూడిన పనిముట్లు, రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. సఫాయి కర్మ చారీల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. ముఖ్యంగా యంత్రాల సహాయంతో కాకుండా చేతులతో పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించే వారికి ఎక్కువ కష్టాలు ఉంటాయని, అందువల్ల వీరి కష్టాలను తీర్చేందుకు ప్రభుత్వం సఫాయి కర్మ చారీల చట్టాన్ని తీసుకువచ్చిందని ,ఇందులో కాంట్రాక్టు పనివారి కి ఇంకా అనేక సమస్యలు ఉంటాయని అన్నారు. వారి కష్టాలను తెలుసుకొని పరిష్కరించేందుకు దేశవ్యాప్తంగా జిల్లాలలో పర్యటిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఎవరైనా సపాయికర్మచారీలను వేధిస్తే వారిపై చట్టపరమైన చర్య తీసుకుంటామని, అంతేకాక ఎవరైనా సఫాయి కర్మచారిలను కాంట్రాక్టర్లు వేధిస్తే వారిని బ్లాక్ లిస్టులో పెడతామని ఆమె హెచ్చరించారు. చట్టం లోని నిబంధనల ప్రకారం సఫాయి కర్మ చారిలకు నెలసరి ఇవ్వాల్సిన వేతనంతో పాటు ,పిఎఫ్ ,ఈఎస్ఐ గుర్తింపు కార్డులు వంటివి ఇవ్వాలని ఆదేశించారు. అంతేకాక ప్రత్యేకించి సఫాయి కార్మికులకు ప్రభుత్వం చేస్తున్న పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ వంటి వాటిపై అవగాహన కలిగే విధంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో అవగాహన శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు. చట్టప్రకారం సఫాయి కర్మ చారిలకు సౌకర్యాలు కల్పించకపోతే సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించినట్లు అవుతుందని ఆమె తెలిపారు. సఫాయి కర్మచారీలుగా పనిచేస్తున్న ఎస్సీ ,ఎస్టీల పై ఏవైనా వేధింపులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు.అదేవిధంగా మున్సిపాలిటీలో ఖాళీ స్థలాలు ఉంటే ప్రత్యేకంగా వారికోసం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలని, స్థల సమస్య ఉంటే అపార్ట్మెంట్లైన కట్టించాలని సూచించారు.ప్రతి మున్సిపాలిటీల్లో మహిళా కార్మికులు దుస్తులు మార్చుకోవడానికి ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలన్నారు.కార్మికులందరికీ తప్పనిసరిగా ప్రతి మూడు మాసాలకోసారి హెల్త్ క్యాంపులు నిర్వహించి పూర్తి బాడీ చెకప్ చేయాలని ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె సఫాయి కార్మికులతో వ్యక్తిగతంగా మాట్లాడుతూ మీకు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.సఫాయి కార్మికుల పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె కార్మికులను ఒక్కొక్కరిని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతేగాక సఫాయి కార్మిక సంఘాల లీడర్లను, అసోసియేషన్ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.వైద్య ఆరోగ్య శాఖ అధికారి, విద్యాశాఖ అధికారి హాజరు కాకపోవడం ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సమావేశానికి హాజరుకాని శాఖల అధికారుల జాబితాని ఇవ్వాలని ఆదేశించారు.అంతకుముందు ఆమె అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సమావేశంలో ఈడి రామ్ లాల్, నాగర్ కర్నూల్ డిఎస్పి మోహన్ కుమార్, బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీధర్ జి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి కమలాకర్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, లేబర్ అధికారి మహమ్మద్ షఫీ, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రావు, నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట మున్సిపల్ కమిషనర్లు వివిధ శాఖల జిల్లా అధికారులు సఫాయి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సిఫెల్ కాలనీ వినాయకుడికి 108 రకాల నైవేద్యాలు



మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) సీఫెల్ కాలనీలో ప్రతిష్టించిన పంచముఖ వినాయక స్వామి వారికి కాలనీ వాసులు 108 రకాల భక్ష్యాలను నైవేద్యంగా సమర్పించారు. ప్రతీ సంవత్సరం కాలనీ వాసులందరూ తమ గృహాల నుండి రకరకాల భక్ష్యాలను వినాయకుడికి నైవేద్యంగా సమర్పిస్తారు. ప్రతీ ఇంటినుండి కనీసం ఒక్క రకమైన నైవేద్యం తప్పనిసరిగా స్వామివారికి సమర్పిస్తారు. కాలనీలో గల చిన్న, పెద్దా తేడా లేకుండా అందరు భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారికి నైవేద్య సమర్పణ అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకి ప్రసాద వితరణ చేసారు. కాలనీ అధ్యక్షుడు సుభాష్, ఇతర కాలనీ కార్యవర్గ సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# వినాయక మండపం గణేష్ పాటల పోటీలు





సుల్తాన్ బజార్ (ప్రశ్న న్యూస్) వినాయక నవరాత్రుల్లో భాగంగా బడీచౌడీ లోని కృపారాబాగ్ లో వీనస్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మూడవ రోజు పూజలు ఘనంగా నిర్వహించామని శాంత్ కుమార్ తెలిపారు. రంగు రంగుల విద్యుత్ దీపాల మధ్య అత్యంత శోభాయమానంగా ఏర్పాటు చేసిన వినాయక మండపం చూసే వారుకి కన్నుల పండగను కలిగిస్తుంది. ఉదయం పూజలతో పోల్చుకుంటే మండపానికి సాయంత్రం భక్తుల తాకిడి అధికంగా ఉంటుందని, ఇక వినాయకుని ప్రత్యేక పూజలు, మహహారతి కార్యక్రమాలలో వీధి ప్రజలు అధికంగా పాల్గోని భక్తి పారవస్యంలో మునిగి తేలుచున్నారు. పూజాధికాలు, మహహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాధాలను అందచేస్తున్నామని తెలిపారు. నవరాత్రులలో భాగంగా నేడు బుధవారం నాడు చిన్న పిల్లలకు గణేష్ పాటల పోటీలను నిర్వహిచామని, దీనిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పిల్లలకు బహుమతులను అందించామని శాంత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదేశ్, అంబాధాసు, రాజు, అభి, అరుణ్, శివ, చిద్విలాస్, సంజయ్, కులకర్ణి, శర్మాజీ, మురళి(లడ్డు), అశ్విన్, రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

# అక్కినేని పంచలోహ విగ్రహా ఆవిష్కరణ

**హైదరాబాద్ :** లుగు చలన చిత్ర పరిశ్రమ ఎప్పటికీ మరువలేని కథానాయకుడు అక్కినేని నాగేశ్వర రావు. తెలుగు సినిమా దిశ, దశ మార్చిన హీరోల్లో ఆయన కూడా ముఖులు. ఈ రోజు ఏయన్నార్ జయంతి. మరో ప్రత్యేకత ఏమిటంటే... నేటితో అక్కినేని నాగేశ్వర రావు శత జయంతి సంవత్సరం కూడా ప్రారంభం అవుతోంది.ఏయన్నార్ శత జయంతి ఉత్సవాలకు అక్కినేని కుటుంబం శ్రీకారం చుట్టింది. ఈ రోజు అన్నపూర్ణ స్టూడియోలో ఘనంగా ఉత్సవాలను నిర్వహించింది. ఈ వేడుకలో మాజీ ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు చేతుల మీదుగా ఏయన్నార్ పంచలోహ విగ్రహ ఆవిష్కరణ జరిగింది. అక్కినేని విగ్రహావిష్కరణలో లెజెండరీ నటుడు మోహన్ బాబు మాట్లాడుతూ "నన్ను అక్కినేని నాగేశ్వర రావు గారి గురించి మాట్లాడమంటే... పెద్ద పుస్తకం రాయొచ్చు. మా ఇద్దరికీ ఉన్నటువంటి బంధం, అనుబంధం అటువంటిది.

తిరుపతిలో నేను చదువుతున్న సమయంలో ఏయన్నార్ గారి సినిమా వంద రోజుల ఫంక్షన్ జరుగుతుంటే... అక్కడికి వెళ్లి చొక్కా చింపుకొని మా రూమ్ కి వెళ్లినవాడిని. మళ్ళీ ఆ చొక్కా కుట్టడానికి కూడా అప్పట్లో డబ్బులు లేవు. అటువంటి అక్కినేని గారితో చిత్రసీమలో 'మరపురాని మనిషి' చిత్రానికి సహాయ దర్శకుడిగా పని చేసే అవకాశం వచ్చింది. ఆ తర్వాత ఏయన్నార్ గారితో ఆయన సొంత నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోలో నిర్మించిన ఎన్నో సినిమాల్లో నటించా. అన్నపూర్ణమ్మ గారు నన్ను బిడ్డలా చూసుకున్నారు" అని అన్నారు. దర్శక, నిర్మాతలు అందరి తరఫున దర్శక ధీరుడు రాజమౌళిని మాట్లాడమని కోరారు. ఆయన తనకు అంత స్థాయి లేదని వినమ్రంగా చెబుతూ... "నాగేశ్వరరావు గారిని చిన్నప్పటి నుంచి సినిమాల్లో చూసి ఆయనను ఆరాధించా. వ్యక్తిగతంగా ఆయనతో నాకు పరిచయం తక్కువ. ఓ అవార్డు వేడుకకు వెళ్ళినప్పుడు ఇద్దరం ఒకే రూములో ఉన్నాం. అప్పుడు 'దేవదాసు' తర్వాత 'మిస్సమ్మ'లో కమెడియన్ రోల్ ఎందుకు చేశారని అడిగా.

అప్పుడు ఆయన 'నాకు దేవదాసు తర్వాత అన్నీ తాగుబోతు కథలు వస్తున్నాయి. అందుకని నేను అడిగి మరీ మిస్సమ్మ చేశా' అని చెప్పారు. చక్రపాణి గారు, వాళ్ళు అభిమానులు కొడతారని చెప్పినా సరే... పట్టుబట్టి చేశారట. ఇమేజ్ మార్చుకోకపోతే ఇబ్బంది అవుతుందని చెప్పారట. ఆయన మీద ఆయనకు ఉన్న కాన్ఫిడెన్స్ కి చేతులు ఎత్తి నమస్కరించాలి. ఇండస్ట్రీకి వచ్చిన తర్వాత ఆయన గురించి ఎన్నో కథలు విన్నా" అని చెప్పారు. ఏయన్నార్ పంచలోగా విగ్రహావిష్కరణలో తెలుగు చలన చిత్ర పరిశ్రమలోని అగ్ర హీరోలు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. మోహన్ బాబు, మురళీ మోహన్, టి సుబ్బరామిరెడ్డి, ఎస్ఎస్ రాజమౌళి, మహేష్ బాబు, నమ్రత దంపతులు, రామ్ చరణ్, బ్రహ్మానందం, జయసుధ, బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ తదితరులతో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై అక్కినేని గొప్పదనాన్ని వివరించారు. అక్కినేని కుటుంబ సభ్యులు ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# అసెంబ్లీకి వెళ్లాలని టీడీపీ నిర్ణయం

**విజయవాడ :** అసెంబ్లీ సమావేశాలకు వెళ్లాలని టీడీపీ శాసనసభాపక్షం నిర్ణయించింది. పోరాటమే అజెండాగా ప్రజల కోసం ఎన్ని అవమానాలైనా భరిద్దామని జాతీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు, ప్రజా సమస్యలపై చట్టసభల వేదిక వదులుకోకూడదన్న కారణంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. సభలో పోరాటం చేద్దాం, వీధుల్లోనూ పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. చంద్రబాబు అరెస్టు అక్రమమనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని... సభలో మైక్ అవకాశం ఇవ్వకుంటే నిరసన ద్వారా సాధిద్దాని ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ పై ఉద్యమించాలని నిర్ణయించారు.

# మాటలను వక్రీకరిస్తున్నారు

**హైదరాబాద్ :** కల్వకుంట్ల కుటుంబం మాటలు తెలంగాణ సమాజం నమ్మే పరిస్థితి లేదన్నారు ఎంపీ ధర్మపురి అరవింద్. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్ పిల్లకుంక ప్రధాని గురించి మాట్లాడుతున్నారన్నారు. ప్రధానమంత్రి మాట్లాడి మాటలను బీఆర్ఎస్, కాంగ్రెస్ లు వక్రీకరిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమకారులను కాల్చి చంపిన చరిత్ర కాంగ్రెస్ ది అని ఆయన ఆరోపించారు. తెలంగాణ ఇస్తామని ప్రకటన చేసి కాంగ్రెస్ ఎందుకు వెనక్కి తీసుకుందని ఆయన ధ్వజమెత్తారు. ఆత్మహత్యలకు కారణం కాంగ్రెస్ కాదా అని ఎంపీ అరవింద్ ప్రశ్నించారు. తెలంగాణ ప్రాణ త్యాగాలకు కారణం సోనియాగాంధీ అని ఆయన విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా.. బీజేపీ మూడు రాష్ట్రాలు ఏర్పాటు చేస్తే ఎక్కడ ఎటువంటి గొడవలు జరగలేదు, ఆందోళనలు జరగలేదు, అదే విషయం నరేంద్ర మోడీ చెప్పారని, కాంగ్రెస్ చరిత్రలో హీనులుగానే మిగిలిపోతారన్నారు ఎంపీ అరవింద్. యువత గురించి కేటీఆర్ మాట్లాడుతున్నాడని, సిగ్గుమాలిన కుటుంబం యువత కోసం తొమ్మిదేళ్ల కాలంలో ఏం చేశారని ఆయన ధ్వజమెత్తారు.చదువుకునేందుకు స్కాలర్షిప్ కూడా ఇవ్వట్లేదని ఆయన మండిపడ్డారు. ఉద్యమ సమయంలో యువతను రెచ్చగొట్టారని, తెలంగాణలో సారా ఏరులైపారుతుందన్నారు. అంతేకాకుండా.. ఏం ముఖం పెట్టుకొని కేటీఆర్ ట్విట్లు చేస్తున్నాడని, తొమ్మిదిన్నర ఏళ్ల తెలంగాణను దరిద్రులు లూటీ చేశారన్నారు. యూనివర్సిటీలను నాశనం చేశారని, చేసిన వాగ్దానాలను ఒక్కటి కూడా నిలబెట్టుకోలేదన్నారు. కుటుంబ పాలన కేటీఆర్ది అని, కేటీఆర్ కుటుంబం రెచ్చగొట్టడం వల్లే చాలామంది ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. కవిత వాళ్ళ అయ్య మీదనే ఒత్తిడి తేలేదన్నారు. కవిత ఒత్తిడి వాళ్ళ నాయనే వినలేదని, కవిత డ్రామాలు ఆపాలన్నారు. కవిత ఎక్కడ పోటీ చేసినా ఓడిపోవడం ఖాయమని, రాష్ట్ర ప్రభుత్వంలో మహిళలకు ఏం చేశారన్నారు. కవిత వాళ్ళ నాయన చెంపలు వాయించాలని, మహిళలకు మేలు చేయాలని ఆయనపై డిమాండ్ చేయాలన్నారు.

# గార్గేయపురం క్రీడాకారులకు20 వేల హాకీ కిట్స్ అందించిన విజయవర్ధన్ రెడ్డి

**కర్నూలు** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గార్గేయపురంలో పాఠశాల పూర్వపు విద్యార్థి, గ్రామ నివాసి, కర్నూలు లో గీతాంజలి నర్సింగ్ కాలేజీ అధినేత పెరుగు విజయవర్ధన్ రెడ్డి పాఠశాల హాకీ క్రీడాకారులకు 20 వేల రూపాయల విలువైన హాకీ కిట్స్ ను అందజేశారు. ఈ మేరకు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పెరుగు విజయవర్ధన్ రెడ్డి , గౌరవ అతిథిగా మాజీ జిల్లా వ్యాయామ సంఘము అధ్యక్షుడు మరియు విశ్వభారతి నర్సింగ్ కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. వెంకటరాముడు, ఫిజికల్ డైరెక్టర్ మరియు జిల్లా వ్యాయామ సంఘము ముఖ్య కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ తమ విద్యార్థులు హాకీలోను, కబడ్డీలోను రాణిస్తున్నారని, 20 వేల రూపాయల హాకీ కిట్స్ ఇచ్చినందులకు విజయవర్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్య అతిథి విజయ్ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, తాను ఈ పాఠశాలలోనే చదువుకున్నానని పాఠశాలపై మక్కువతో ఈ పాఠశాల లో ఫీజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు క్రీడల్లో విద్యార్థులను జాతీయ స్థాయిలో రాణించడం వల్ల ఇంకా రాణించాలని హాకీ కిట్స్ అందిస్తున్నానని ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తనవంతు సహాయం చేస్తానని తెలిపారు. చదువు కానీ క్రీడలు కానీ ఇష్టపడి కష్టపడి రాణించాలన్నారు.క్రీడలలో మంచి ప్రావీణ్యం కనబరిస్తే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు వస్తాయన్నారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ, పాఠశాలలో క్రీడలలో తర్ఫీదునిస్తూ ఇటు పాఠశాలలో అటు జిల్లాలో కార్యదర్శిగా పనిచేస్తూ శ్రమిస్తున్న ఫిజికల్ డైరెక్టర్. వెంకటేశ్వర్లు ని అభినందించారు.

జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పెరుగు విజయవర్ధన్ రెడ్డి కుటుంభం క్రీడలకు ఎంతో సేవ చేస్తున్నదని, వారి తండ్రి స్వర్గీయ స్వామిరెడ్డి గతంలో క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేశారని వారి ఆత్మకు శాంతి కలగాలని ఒక్క నిముషం అందరూ మౌనం పాటించారు.

# కేంద్రపాలిత ప్రాంతంగా హైదరాబాద్

బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అదే హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చే బిల్లు.

### యూటీగా ఎందుకు.?

కేంద్రం హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలని భావిస్తోందని తెలుస్తోంది. యూపీఏ హయాంలో కూడా ఈ ప్రతిపాదన చేశారు. అప్పుడు కేసీఆర్‌తో పాటు టీడీపీ అంగీకరించాయి. అయితే నాడు బీజేపీ మాత్రం దీనిని వ్యతిరేకించింది. తెలంగాణ ఇస్తే హైదరాబాద్‌తో కూడిన తెలంగాణ కావాలని బీజేపీ నేతలు కిషన్‌రెడ్డితో పాటు పలువురు పట్టుపట్టారు. కేసీఆర్ మాత్రం హైదరాబాద్‌ను ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటించినా సమ్మతమే అని అంగీకరించారు. ఆంధ్రా, రాయలసీమ నేతలు కూడా కేంద్రాన్ని యూటీగా చేయడానికి సమ్మతించారు. బీజేపీ మాత్రమే ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించింది.

### తెలంగాణలో అధికారంలోకి రావాలని

తెలంగాణలో అధికారంలోకి రావాలని బీజేపీ భావిస్తోంది. ఈమేరకు అనేక విధాలుగా ప్రయత్నాలు చేస్తోంది. కానీ ఏ సర్వే చూసినా బీజేపీకి అనుకూలంగా లేదు. కేవలం 10 నుంచి 15 స్థానాలకు మించి రావని చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో తమకు పట్టున్న హైదరాబాద్‌పై కేంద్రం దృష్టిసారించింది.

### కేంద్రపాలిత ప్రాంతం చేస్తే

హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేస్తే బీజేపీకి కలిగే ప్రయోజనాలు ఇవే. భారతీయ జనతా పార్టీకి హైదరాబాద్‌లో పట్టు మరింత పెరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ విభజనతో అసంతృప్తిగా ఉన్న ఏపీ ప్రజలు, నేతలు సంతృప్తి చెందుతారు. ఆంధ్రాలో బీజేపీ గెలుపు అవకాశాలు పెరుగుతాయి. ఇప్పటి వరకు ఏపీలో బీజేపీకి ఒక్క ఎంపీ సీటు కూడా లేదు. హైదరాబాద్‌ను యూటీ చేస్తే వచ్చే ఎన్నికల్లో ఏపీ నుంచి కూడా ఎంపీ సీట్లు పెరుగతాయని భావిస్తోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే బీజేపీ ఈ పార్లమెంటు సమావేశాల్లో హైదరాబాద్ యూటీ బిల్లు పెట్టే అవకాశం ఉంది.

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

బిల్లుకు అనుకూలంగా ఆ సమయానికి సభలో ఉన్న 454 మందిలు ఓటు వేయగా ఇద్దరు సభ్యులు వ్యతిరేకంగా ఓటు వేశారు. ఆ ఇద్దరు ఎంపీలు ఎంఐఎం పార్టీకి చెందిన వారు కావడం గమనార్హం. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, ఆ పార్టీ మరో ఎంపీ ఇంతియాజ్ జలీల్ మాత్రమే మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించారు. మంగళవారం లోక్‌సభ ముందుకు ఈ నారీ శక్తి వందన్ అధినియమ్ బిల్లు రాగా బుధవారం దీనిపై చర్చ జరిగింది. దాదాపు 8 గంటల పాటు లోక్‌సభలో సుదీర్ఘ చర్చ జరిగిన తర్వాత కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం లోక్‌సభ స్పీకర్ మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఓటింగ్ నిర్వహించారు.మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఓటింగ్‌ను మాన్యువల్ పద్ధతిలో నిర్వహించారు. రెడ్, గ్రీన్ కలర్ స్లిప్‌లను సభలో ఉన్న సభ్యులందరికీ అందించారు. అనంతరం ఓటింగ్ జరిగే ప్రక్రియపై లోకసభ సెక్రటరీ జనరల్ సభ్యులకు వివరించారు. బిల్లుకు మద్దతు తెలిపినట్లయితే 'ఎస్' అని గ్రీన్ కలర్ స్లిప్‌పై రాయాలని వ్యతిరేకించే సభ్యులు రెడ్ కలర్ స్లిప్‌పై 'నో' అని రాయాలని సూచించారు. ఆ తర్వాత ఓటింగ్‌ను చేపట్టారు. రాజ్యాంగ సవరణ కూడా ఉండటంతో మాన్యువల్ పద్ధతిలో ఓటింగ్ చేపట్టారు. 1996 లో అప్పటి ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ ప్రధానిగా ఉన్న సమయంలో మొదట ఈ బిల్లును తీసుకువచ్చారు. ఎన్నో కారణాలు, అధికార కూటమిలోని పార్టీలు మద్దతు తెలపకపోవడంతో అవి ఆమోదానికి నోచుకోలేదు. అయితే ఈ మహిళా రిజర్వేషన్ బిల్లుకు 2010 లో రాజ్యసభలో ఆమోదం పొందినా లోక్‌సభలో వీగిపోయింది. అయితే లోక్‌సభలో మాత్రం ఇప్పుడే తొలిసారి ఈ మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం పడింది. ఈ నారీ శక్తి వందన్ అధినియమ్ అనే బిల్లులో లోక్‌సభ, రాష్ట్రాలలోని అసెంబ్లీలలో ఉన్న మొత్తం సీట్లలో 33 శాతం సీట్లను మహిళలకు రిజర్వ్ చేసేలా నిబంధనను ఉంచారు. ఈ బిల్లుకు పార్లమెంటు ఆమోదం తెలిపితే లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో ప్రతీ ముగ్గురు సభ్యుల్లో ఒక మహిళ ఉంటారు.

# నా అసెంబ్లీ సీటు వదులుకుంటా

మూడో వంతు సీట్లను మహిళలకు కేటాయిస్తారు. ప్రస్తుతం తెలంగాణలో 119 అసెంబ్లీ స్థానాలు ఉండగా దాదాపు 40 సీట్లు మహిళలకు రిజర్వ్ కానున్నాయి. 17 లోక్‌సభ స్థానాలకు గాను.. 5 నుంచి 6 సీట్లు మహిళా కోటా కిందకు వెళ్లనున్నాయి. అయితే పురుషుల కంటే మహిళల జనాభా ఎక్కువున్న నియోజవర్గాలను వారికి కేటాయించనున్నారు. జనగణన, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన తర్వాత రిజర్వేషన్ అమల్లోకి రానుంది. అంటే 2029 ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు దక్కనున్నాయి. ఇక తెలంగాణలో మంత్రి కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజవర్గం కూడా మహిళలకు రిజర్వ్ కానున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే కేటీఆర్ అక్కడి నుంచి పోటీ చేయటానికి వీలు కదరదు. ఈ అంశంపై తాజాగా మంత్రి కేటీఆర్ స్పందించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును తాను పూర్తిగా స్వాగతిస్తున్నానని చెప్పారు. మాదాపూర్‌లో ఇంటర్నేషనల్ టెక్‌పార్క్ ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తన సీటు పోయినా ఫర్వాలేదని.. కానీ మహిళా రిజర్వేషన్ మాత్రం అమల్లోకి రావాలని ఆకాంక్షించారు. మరింత మంది మహిళలు రాజకీయాల్లోకి రావాలని అభిప్రాయపడ్డారు. మహిళలు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఇంటర్నేషనల్ టెక్‌పార్క్‌ను బుధవారం (సెప్టెంబర్ 20) మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ మన జీవితాలు చాలా చిన్నవని, మహిళా బిల్లుకు మద్దతు తెలిపే విషయంలో తన పాత్ర తాను పోషించానని అన్నారు. హైదరాబాద్ మాదాపూర్‌లో అంతర్జాతీయ టెక్‌పార్క్‌ను బుధవారం మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మట్లాడిన కేటీఆర్ మన జీవితాలు చాలా చిన్నవని.. తన పాత్ర తాను పోషించానని పేర్కొన్నారు. మహిళా కోటాలో తన సీటును వదులుకోవటానికి సిద్ధమేనని బిల్లును పూర్తిగా తాను స్వాగతిస్తుననట్లు చెప్పారు. ఇక హైదరాబాద్ అభివృద్ధి గురించి మాట్లాడుతూ పెట్టుబడులకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని మంత్రి అన్నారు. దేశంలో 40 శాతానికి పైగా ఫార్మారంగ ఉత్పత్తులు హైదరాబాద్ నుంచే సరఫరా అవుతున్నాయని అన్నారు. పెట్టుబడులతో ముందుకొచ్చే కంపెనీలకు తాము అండగా నిలబడతామని భరోసా కల్పించారు. హైదరాబాద్ లైఫ్‌సైన్సెస్ హబ్‌గా మారుతుందని అన్నారు. హైదరాబాద్ చాలా అందమైన నగరం అని, ఇక్కడ టాలెంట్‌కు కొదవ లేదని అన్నారు. ఇతర దేశాలతో పోలిస్తే ఇక్కడ ఖర్చు కూడా తక్కువే అవుతుందని మంత్రి కేటీఆర్ తెలిపారు.

# దసరాకు విశాఖ నుండి పాలనా

సవరణపై బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రఖ్యాత యూనివర్శిటీలతో సంయుక్త సర్టిఫికేషన్ ఉండేలా చట్ట సవరణ చేశారు. ఇందులో చదువుతున్న విద్యార్థుల డిగ్రీలకు జాయింట్ సర్టిఫికేషన్ ప్రైవేట్ యూనివర్శిటీల్లో కూడా నాణ్యత ఉండేలా ఈ చర్యలు ఉంటాయి. ఈ మార్పుల వల్ల పిల్లలకు మంచి జరుగుతుందన్నారు ఇంతకు ముందు ఉన్న ప్రైవేటు యూనివర్శిటీలు, కొత్తగా ఏర్పాటు చేసే ప్రైవేటు యూనివర్శిటీలకు ప్రపంచంలోని టాప్ 100 యూనివర్శిటీలతో టై అప్ ఉండేలా చట్ట సవరణ చేశారు. దీనివల్ల జాయింట్ సర్టిఫికేషన్ ఉంటుందన్నారు. ఇప్పుడు నడుస్తున్న ప్రైవేటు కాలేజీలు యూనివర్శిటీలుగా మారితే వచ్చే అదనపు సీట్లలో 35శాతం సీట్లు కన్వీనర్ కోటాలోకి వస్తాయి అన్నారు. దీని వల్ల పిల్లలకు మేలు జరుగుతుందన్నారు. జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం పేరుతో మరో పథకం ఏర్పాటుకి ఆమోదం తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఈ పథకం ద్వారా లబ్ది చేకూరనుంది. యూపీఎస్సీ లో ప్రిలిమ్స్, మైన్స్ ఉత్తీర్ణత సాధించిన వారికి 50 వేల నుంచి లక్ష ఆర్థిక సాయం తదితర అంశాలపై చర్చించారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ప్రభుత్వ ఉద్యోగుల కు జిపిఎస్ అమలు ముసాయిదా బిల్లులకు ఓకే చెప్పారు. ఏపీ వైద్య విధాన పరిషత్ సవరణ బిల్లు జగనన్న ఆరోగ్య సురక్షపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. కురుపాం ఇంజనీరింగ్ కాలేజీల్లో 50 శాతం సీట్లు గిరిజనులకు కేటాయించే ప్రతిపాదనకు ఓకే చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఆధార్ సవరణ బిల్లు పోలవరం ముంపు బాధితులకు 8424 ఇళ్ల నిర్మాణానికి ఆమోదం తెలిపారు. అసైన్డ్ భూములు క్రమబద్ధీకరణకు పీఓటీ చట్ట సవరణకు ఆమోదం తెలిపింది. భూదాన్, గ్రామదాన్ చట్ట సవరణ బిల్లు దేవాదాయ చట్ట సవరణను ఆమోదించారు. అలాగే మరికొన్ని నిర్ణయాలు తీసుకున్నారు.

# అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతాం

టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ఎంతగా అవమానించినా ప్రజల కోసం భరిద్దామని పార్టీ ఎమ్మెల్యేలకు లోకేశ్ సూచించారు. పోరాటమే అజెండాగా ప్రజల కోసం ఎన్ని అవమానాలైనా భరిద్దామని పేర్కొన్నారు.ప్రజా సమస్యలపైన ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశాన్ని వదులుకోవద్దని వివరించారు.

చంద్రబాబు అక్రమ అరెస్టు పైనా శాసన సభలో పార్టీ గళం వినిపించాలని నిర్ణయించారు. అదే సమయంలో బయట కూడా ఆందోళనలు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలను ఆపొద్దని లోకేశ్ చెప్పారు. అసెంబ్లీ లోపలా బయట కూడా నిరసనలు తెలియజేయాలని సూచించారు. మరోవైపు, ఈ అసెంబ్లీ సమావేశాలలో వైసీపీ సర్కారు పలు బిల్లులను సభలో ప్రవేశపెట్టనుంది. కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ సహా వివిధ బిల్లులపై చర్చ జరగనుంది.

# వార్ రూమ్‌లో కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ

పార్టీ ప్రకటించనుందని తెలుస్తుంది. అయితే ఈ జాబితాలో ఎవరికి స్థానం దక్కుతుంది అన్నది కాంగ్రెస్ పార్టీ వర్గాలలో ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఫైనల్ చేసి ప్రకటించింది. చాలా చోట్ల సిట్టింగ్ ఎమ్మెల్యేలను అభ్యర్థులుగా ప్రకటించింది. ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజల మద్దతు పొందేలా పనిచేయాలని బీఆర్ఎస్ హై కమాండ్ దిశా నిర్దేశం కూడా చేసింది. ఈ క్రమంలో తాజాగా కాంగ్రెస్ పార్టీ కూడా అభ్యర్థుల ఎంపికపై ఫోకస్ పెట్టి ఆయా స్థానాలలో గెలుపు గుర్రాలను రంగంలోకి దింపేందుకు ప్రయత్నం చేస్తుంది. త్వరలో అభ్యర్థులని ప్రకటించి ప్రజా క్షేత్రంలోకి వెళ్లాలని భావిస్తుంది. ఈ వారం మొదటి విడత జాబితా టికెట్ల ప్రకటన అంటూ ప్రచారం జరుగుతున్న క్రమంలో ఢిల్లీకి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు క్యూ కట్టారు. ఎవరికి వారు తమ అనుచరులకు టికెట్ల కోసం శత విధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఈ సారి ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్టాత్మకం కావటంతో కాంగ్రెస్ మాత్రం విజయావకాశాలు ఉన్న నాయకులకే టికెట్లు ఇవ్వాలని భావిస్తుంది.

# పురందేశ్వరి ఒంటరి పోరాటం

ఏమయ్యారన్న చర్చ జరుగుతోంది. అదే సమయంలో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి పురందేశ్వరిని టార్గెట్ చేసినా ఎవరూ స్పందించడం లేదు.

### ఏపీలో మద్యం స్కాం అంటూ తీవ్ర ఆరోపణలు చేసిన పురందేశ్వరి

ఏపీలో మద్యం పేరుతో కుంభకోణం జరుగుతోందని పురందేశ్వరి కీలక లెక్కలు వెల్లడించారు. రాష్ట్ర బడ్జెట్‌లో మద్యం ద్వారా రూ.20 వేల కోట్ల ఆదాయం వస్తోందని చెబుతున్నారని, వాస్తవానికి ఏడాదికి రూ.56,700 కోట్ల ఆదాయం వస్తోందని తెలిపారు. మరి మిగిలిన రూ.36,700 కోట్ల సొమ్ము ఎటు పోతోందని ఆమె ప్రశ్నించారు. ఇంతకన్నా పెద్ద కుంభకోణం ఉంటుందా? అని అన్నారు. దీనిపై సీబీఐ విచారణకు ఆదేశిస్తే నిజానిజాలు వెలుగు చూస్తాయన్నారు. ఈ అంశంపై కేంద్రానికి ఫిర్యాదు చేస్తామని అంటున్నారు. పురందేశ్వరి తీవ్రమైన ఆరోపణలు చేసిన తర్వాత కూడా బీజేపీ నేతలు ఎవరూ దీనిపై స్పందించలేదు.

### సైలెంట్ మోడ్‌లో ఏపీ బీజేపీ సీనియర్ నేతలు

ఏపీ బీజేపీకి చెందిన సీనియర్ నేతలంతా సైలెంట్ మోడ్ లో ఉన్నారు. సోము వీర్రాజు నుంచి జీవీఎల్ నరసింహారావు వరకూ ఎవరూ నోరు మెదపడం లేదు. గతంలో జీవీఎల్ ప్రతి వారాంతంలో హడావుడి చేసేవారు. విశాఖలో కచ్చితంగా ప్రెస్ మీట్లు పెట్టేవారు. ఇప్పుడు ఆయన కూడా సైలెంట్ అయ్యారు. సత్యకుమార్ లాంటి నేతలు కూడా ఏపీ రాజకీయాలపై మాట్లాడటం తగ్గించారు. ఇక ప్రతి సందర్భంలో మీడియాలో బీజేపీ తరపున గట్టిగా వాదించే విష్ణువర్ధన్ రెడ్డితో పాటు మరికొందరు నేతలు కూడా సైలెంట్ అయిపోయారు. పురందేశ్వరి వ్యవహారశైలి కారణంగానే వీరంతా సైలెంట్ అయిపోయారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పురందేశ్వరి ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటూండటంతో ఆమె మాటను సీనియర్లు పట్టించుకోవడం లేదంటున్నారు.

### పురందేశ్వరపై వైసీపీ నేతల విమర్శలు - అయినా కౌంటర్ లేదు

పురందేశ్వరిని టార్గెట్ చేసి విజయసాయిరెడ్డి వంటి నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. గతంలో సోమ వీర్రాజుపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే పార్టీలో నేతలంతా వారిపై విరుచుకుపడేవారు. కానీ ఇప్పుడు పురందేశ్వరిని టార్గెట్ చేసినా ఎవరూ మాట్లాడటం లేదు.ఇలాగే బండి సంజయ్ పై పేర్ని నాని కూడా ఘాటు వ్యాఖ్యలు చేశారు. కానీ ఏపీ బీజేపీ నుంచి అంత స్పందన రాలేదు. ఎవరూ కౌంటర్ ఇవ్వలేదు. ప్రధాని మోదీ పుట్టిన రోజు సందర్భంగా సేవా పఖ్వాడా కార్యక్రమాలు చేపట్టాలని కేంద్ర పార్టీ పిలుపునిచ్చింది. కానీ ఎక్కడా చేయడం లేదు. పురందేశ్వరి మాత్రం పుట్టిన రోజు నాడు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఏపీ బీజేపీలో లో పురందేశ్వరి అధ్యక్షురాలిగా వచ్చిన తర్వాత జోష్ రావాల్సింది పోయి నీరసం వచ్చిందన్న అభిప్రాయంలో ఆ పార్టీ క్యాడర్ ఉన్నారు.

# తెలంగాణ జలసిరి

దుర్భిక్ష తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ 9 ఏళ్లలోనే దేశంలోనే నీటి లభ్యతలో నంబర్ 1 స్థానంలో నిలిచిందంటే అందరి కళ్లు కన్నీళ్లతో చెమర్చక మానవు. నాటికి నేటికి ఎంత తేడా అన్నది గుర్తిస్తేనే తెలంగాణ ఉద్యమకారుల గుండె ఉప్పొంగుతుంది. దేశంలోని మెజారిటీ రాష్ట్రాలు తమ రిజర్వాయర్లలో నీరు వేగంగా అడుగంటుతుండడంతో నీటి కోసం అల్లాడిపోతుంటే, నీటి లభ్యతలో తెలంగాణ మాత్రం దేశంలోనే నంబర్ 1గా నిలిచింది. జల వనరుల్లో తగినంత నిల్వలతోపాటు మిగులు జలాలతో టాప్ లో నిలిచింది. నీటి వనరుల అభివృద్ధి, సమర్థవంతమైన నిర్వహణపై తొమ్మిదేళ్లుగా దృష్టి సారించడంతో కృష్ణా బేసిన్‌లోని అన్ని ప్రధాన ప్రాజెక్టులు ఈ సీజన్‌లో చుక్క నీరు రాకపోయినా ఎలాంటి నీటి ఎద్దడి ఎదుర్కొవడం లేదు.

### కాళేశ్వరంతో ప్రయోజనం

వర్షాకాలం ప్రారంభానికి ముందే ఎండిపోతున్న అనేక రిజర్వాయర్లను పూర్తిస్థాయిలో నింపడంలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్
స్కీం కీలక పాత్ర పోషిస్తోంది. శ్రీశైలం, నాగార్జునసాగర్ వంటి కృష్ణా నది ప్రాజెక్టుల క్రింద ఉన్న కొన్ని ప్రాంతాలను మినహాయించి రుతుపవనాల ప్రభావంతో ఈ ఏడాది మంచి వర్షాలే కురిశాయి. అయితే వర్షాల కొనసాగింపు లేకపోవడంతో వాతావరణం డ్రైగా అనిపిస్తుంది. అయినా కూడా పడిన వానలతోనే అటు కృష్ణా బేసిన్ లోనూ ప్రాజెక్టులు నిండుకుండలా ఉన్నాయి. ఇటు గోదావరి డెల్టాకు ఈసారి ఓవర్ ఫ్లో వచ్చింది.

### సీడబ్ల్యూసీ నివేదిక ఇలా

సెంట్రల్ వాటర్ కమిషన్(సీడబ్ల్యూసీ) రిజర్వాయర్ డేటాను ప్రచురించే 21 రాష్ట్రాలలో, ఐదు రాష్ట్రాలు మినహా మిగిలినవి లోటు జలాలతో ఉన్నాయి. సమృద్ధిగా నీరు ఉన్న ఐదు రాష్ట్రాల్లో తెలంగాణ 68.3 శాతం మిగులుతో అగ్రస్థానంలో ఉంది. గుజరాత్, ఉత్తరాఖండ్ వరుసగా 14.6 శాతం 12.1 శాతం స్వల్ప మిగులును నమోదు చేశాయి. హిమాచల్ ప్రదేశ్, నాగాలాండ్ రాష్ట్రాలు 6 శాతం, 2.7 శాతం మిగులు జలాలు కలిగి ఉన్నాయి.

### లోటులో బీహార్ ఫస్ట్

ఇక లోటు జలాలు ఉన్న రాష్ట్రాల జాబితాలో బీహార్ %--% 77.1%తో అగ్రస్థానంలో ఉండగా, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ వరుసగా 57.4 శాతం, 44.3 శాతంతో ఉన్నాయి. సెప్టెంబర్ 14 నాటికి 10 సంవత్సరాల సాధారణ సగటుతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ రిజర్వాయర్ స్థాయిలు 44 శాతం తగ్గాయి. దాదాపు అన్ని ముఖ్యమైన రాష్ట్రాలు పొడి రుతుపవనాలతో వర్షపాతం లేక నీటి ఎద్దడి కారణంగా ఖరీఫ్ పంటలతోపాటు రబీపై కూడా ప్రభావం పడే అవకాశం కనిపిస్తోంది.తెలంగాణ నీటిలభ్యతకు ప్రధాన కారణం కాళేశ్వరం ప్రాజెక్ట్. ఈసారి గోదావరి బేసిన్ లో వరద పోటెత్తింది. సంవృద్ధిగా వానలు కురిశాయి. దీంతో అక్కడి నుంచి హైదరాబాద్, నల్గొండ, ఖమ్మం వరకూ నీటిని ఎత్తిపోశారు. ఒక ఉమ్మడి మహబూబ్ నగర్ ప్రాజెక్టులు తప్ప మిగతా తెలంగాణ అంతటా కాళేశ్వరం నీటిని పంప్ చేశారు. ప్రాజెక్టులు నింపారు. ఈ కారణంగానే తెలంగాణలో నీటిలభ్యత పెరిగింది. తద్వారా పంటలు పండాయి. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కూడా పూర్తి కావడంతో దక్షిణ తెలంగాణకు నీటి తిప్పలు తప్పనున్నాయి. అందుకే దేశంలోనే 68.3 శాతం నీటిలభ్యతతో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానానికి చేరింది.

# డబ్బా కొట్టడం కాదు కేటీఆర్

అవకాశవాద రాజకీయాలు కాదని ప్రజలు విశ్వసించాలంటే దమ్ముంటే కేటీఆర్ ఈ సవాల్ స్వీకరించాలని షర్మిల డిమాండ్ చేశారు. తన సీటు కోల్పోయినా సిద్ధమే అని చెబుతున్న కేటీఆర్.. నిజంగా మహిళల రిజర్వేషన్ల మీద చిత్తశుద్ధి ఉంటే ఈ ఎన్నికల్లోనే మీ సీటు త్యాగం చేసి ఒక మహిళకు ఇవ్వండి. మిమ్మల్ని అడ్డుకునేదెవరు అని ప్రశ్నించారు. మీరు డబ్బాలు కొట్టుకుంటున్నట్టు మహిళా బిల్లు నిజంగా మీ పోరాట ఫలితమే అయితే బిల్లు అమల్లోకి రాకముందే ఈ ఎన్నికల్లోనే మహిళలకు పెద్దపీట వేయాలని, మీ సీటు మహిళకు ఇవ్వండి అని కోరారు.మాటలతో చిత్తశుద్ధి నిరూపించలేమని, చేతలతోనే అవుతుందన్నారు.

119 నియోజకవర్గాల్లో 63 స్థానాల్లో మహిళా ఓటర్లే ఎక్కువని ఎన్నికల సంఘం చెబుతుందని, 33 శాతం లెక్కన ఈ ఎన్నికల్లో మీరిచ్చిన 7 సీట్లతో పాటు మరో 32 సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీ పార్టీ ప్రకటించిన సీట్లలో మహిళలకు 33 శాతం తక్షణమే అమలు చేసి చూపించాలని, బిల్లు కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించిన రాష్ట్రంగా తెలంగాణను ఆదర్శంగా నిలపాలన్నారు. మహిళలను దారుణంగా అవమానించిన మీరే ఈరోజు మహిళల గురించి పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారు అంటూ షర్మిల ఫైర్ అయ్యారు
. నిరుద్యోగుల కోసం మేం దీక్షలు చేస్తే వ్రతాలంటూ ఎద్దేవా చేసింది, మహిళా మంత్రులు లేకుండా చేసింది మీరే అంటూ విమర్శించారు. రాష్ట్రంలో మహిళా కమీషన్ ఉందన్న సంగతే మర్చిపోయారు. ఉద్యమం కోసం బలిదానం చేసిన శ్రీకాంతాచారి తల్లి ఓడిపోతే ఆమెకు ఏ పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. మీ చెల్లి కవిత ఓడిపోతే కేసీఆర్ బిడ్డ కాబట్టి ఎమ్మెల్సీ పదవి ఇచ్చుకున్నారు అంటే మీకు మీకున్నది మహిళల మీద ప్రేమ కాదు కేవలం మీ కుటుంబం మీద ప్రేమ అని ప్రజల్ని మీరెప్పుడు ప్రేమించలేదంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.

# వాడి వేడిగా మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

- ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన పరిష్కారం కాని సమస్యలు
- అటవీ అధికారులపై సర్పంచి ఆగ్రహం
- విద్యుత్ మిషన్ భగీరథ, సమస్యల పరిష్కారానికి సభ్యుల విజ్ఞప్తి



**జగిత్యాల (ప్రశ్న న్యూస్)** రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ సంధ్యారాణి అధ్యక్షతన నిర్వహించారు వ్యవసాయ, విద్యుత్,విద్య,మిషన్ భగీరథ,అటవీ,ఆర్టీసీ అంగన్వాడి,రెవిన్యూ,తదితర మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.ఇట్టి సందర్భంగా ఎంపీపీ సంధ్యారాణి మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సారథ్యంలో మండలం అభివృద్ధి చెందుతుందని అనేక సమస్యల పరిష్కారానికి సత్వరమే కృషి చేస్తున్నారని కొందరు అధికారులు నిర్లక్ష్యంతో సకాలంలో స్పందించడం లేదని అయినప్పటికీ గ్రామ గ్రామానికి ఎమ్మెల్యే సహకారంతో ప్రతిష్టమైన అభివృద్ధి చేయగలుగుతున్నామని అన్నారు.అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ మరంపల్లి రాణి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో అనేక సౌలభ్యాలు సౌకర్యాలు పథకాలు ప్రవేశ పెడుతూ రైతులకు మేలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు.కాగా ప్రశ్నోత్తరాల సమయంలో ప్రజా ప్రతినిధులు అనేక సమస్యలు లేవనెత్తారు చింతలూరు సర్పంచ్ అనుపురంశ్రీనివాస్ గౌడ్ చింతలూరు గ్రామాన్ని వడ్డేలింగాపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రామారావు పల్లె సర్పంచ్ తిరుమల్ మాట్లాడుతూ అనేక ప్రదేశాలలో పోల్స్ లేవని లెంతి పోల్స్ వేయాలని వర్షాకాలంలో వచ్చిన వరదలకు రెండు ట్రాన్స్ పాం లు కొట్టుకపోగా రైతులకు కరెంటు అందడం లేదని పంటలు దెబ్బతింటున్నాయి అని విద్యుత్ కనెక్షన్ పునరుద్ధరణ చెయ్యడం లేదని వాపోయారు విద్యుత్ శాఖ అధికారులు సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆలూరు గ్రామనికి పల్లె దవాఖాన కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.మూట పెల్లి గ్రామానికి కూడ పల్లె దవాఖాన కేటాయించాలని ఎంపిటిసి శ్రీనివాస్ మూట పెల్లి సర్పంచ్ తిరుపతి విజ్ఞప్తి చేయగా పరిశీలిస్తామని అధికారులు చెప్పారు.అటవీ అధికారులపై చింతలూరు సర్పంచ్ అనుపురం శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహ వ్యక్తం చేశారు భూమి సర్వే కు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఎందుకు స్పందించడం లేదని ఆగ్రహ వ్యక్తం చేశారు, ప్రజాలు ప్రజా ప్రతినిధులు అయిన మేము మీకు నేరస్తులగా కనిపిస్తున్నామ అన్ని ప్రశ్నించారు అధికారి సరియైన సమాధానం చెప్పలేదు.భూపతి పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో అంగన్వాడి భవనం ఏర్పాటు చేయాలని సర్పంచ్ జక్కుల శేఖర్ విజ్ఞప్తి చేయగా అధికారి నుండి సరియిన స్పందన రాలేదు.తాట్లవాయి సర్పంచ్ రాగి సాగారిక రేషన్ కార్డులు కొత్తగా రావడం లేదని పెండ్లి అయిన అమ్మాయి ల కార్డు పోతే తొలగిస్తున్నారు అని కొత్త కార్డులు ఇవ్వనిది ఎలా తొలగిస్తారని ప్రశ్నించగా ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే ధరఖస్తు లు చేసుకోవాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి గంగుల సంతోష్ కుమార్,మండల విద్యాధికారి గంగాధర్ డిప్యూటీ తహశీల్దార్ సుమన్,వ్యవసాయ అధికారి ముక్తిస్వర్,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# దసరా నుంచి విశాఖ నుంచి పాలన

విజయదశమి పండుగ నాటి నుంచి విశాఖ నుంచి పరిపాలన చేసేందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డి సిద్ధమయ్యారు. ఈ విషయాన్ని కేబినెట్ భేటీటో మంత్రులకు వివరించారు. దసరా నుంచి విశాఖ నుంచి పాలనకు అందరూ సిద్ధమవ్వాలన్నారు. విశాఖలో రుషికొండ మీద ఇప్పటికే సీఎం క్యాంప్ ఆఫీస్ ను నిర్మిస్తున్నారు. అయితే ఇది సీఎం జగన్ కోసం అని ఇప్పటి వరకూ ప్రకటించలేదు. ఆ క్యాంప్ ఆఫీస్ నిర్మాణంపై కోర్టులో కేసులు ఉన్నాయి. అవి టూరిజం భవనాల నిర్మాణమని అధికారులు చెబుతున్నారు. గతంలో కూడా.. సీఎం జగన్ తాను అక్టోబర్ నుంచే విశాఖ నుంచి పరిపాలన చేస్తామని ప్రకటించారు. ఆ మేరుక తాజాగా కేబినెట్ భేటీ అనంతరం మంత్రులకు క్లారిటీ ఇచ్చారు. కొన్ని కార్యాలయాలను కూడా తలించాలని సీఎం జగన్ నిర్ణయించారు. ఇందు కోసం ఓ కమిటీ ఏర్పాటు చేస్తున్నామని ఆ కమిటీ సూచనల మేరకు కార్యాలయాలను తరలిస్తామని మంత్రులకు చెప్పినట్లుగా తెలుస్తోంది. అయితే కార్యాలయాల తరలింపుపై ఇప్పటికే న్యాయస్థానాలు స్టే ఇచ్చాయి. అయితే కార్యాలయాలను కూడా తరలిస్తామని సీఎం జగన్ మంత్రులకు చెప్పడం ఆసక్తికరంగా మారింది. డిసెంబర్ లో అమరావతి కేసుల విచారణ సుప్రీంకోర్టులో జరగాల్సి ఉంది. ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ అని కాకుండా... సీఎం జగన్ క్యాంప్ ఆఫీస్ ను విశాఖలో పెట్టుకునే అవకాశం ఉంది. కానీ ఆఫీసుల్ని మాత్రం విసాఖకు తరలించే అవకాశం లేదని అంచనా వేస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్దంగా ఉండాలని మంత్రులకు సీఎం జగన్ సూచించారు. జమిలీ ఎన్నికల విషయంలో కేంద్రం ఏ నిర్ణయం తీసుకుంటుందో చూద్దామని సహచరులకు సూచించారు. అయితే ఎన్నికలకు సంబధించి ఎప్పుడైనా సిద్ధం గా ఉండాలని సూచించారు. అసెంబ్లీ సమావేశాల్లో చంద్రబాబు స్కాములపైనే ప్రధానంగా చర్చిద్దామని మంత్రి వర్గ సహచరులకు చెప్పినట్లుగా తెలుస్తోంది. అసెంబ్లీ సమవేశాలను అందరూ సీరియస్ గా తీసుకోవాలని.. ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ఆదేశించినట్లుగా తెలుస్తోంది. చంద్రబాబు అరెస్ట్ అంశం, రాజకీయ పరిస్థితులపైనా చర్చలు జరిగినట్లుగా తెలుస్తోంది. అయితే సీఎం జగన్ స్పందన ఏమిటో తెలియలేదు. కానీ అసెంబ్లీలో చంద్రబాబు ప్రభుత్వం ముఖ్యంగా చంద్రబాబు ప్రమేయం ఉన్న స్కాములపై విస్తృతంగా చర్చిద్దామని మంత్రులకు చెప్పడంతో.. ఇరవై ఒకటో తేదీ నుంచి ప్రారంభమయ్యే సమావేశాల్లో కేసుల అంశమే హాట్ టాపిక్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# రామాయణంపై గ్లోబల్ కాంటెస్ట్

**హైదరాబాద్ :** సమతా మూర్తి రెండో వార్షికోత్సవం సందర్భంగా వచ్చే ఏడాది ఫిబ్రవరిలో అంతర్జాతీయ సెమినార్ మూడు రోజులు పాటు నిర్వహించనున్నట్టు చినజీయర్ స్వామి తెలిపారు. ప్రపంచదేశాలకు చెందిన వైజ్ఞానికులు ఈ సదస్సులో పాల్గొంటారని వెల్లడించారు. పార్లమెంట్ కొత్త భవనంలో అడుగుపెట్టిన పాలకులకు ఈ సందర్భంగా చిన్నజీయర్ స్వామి మంగళశాసనాలు తెలిపారు. సమతామూర్తి రెండో వార్షికోత్సవం సమతా కుంభ్‌ను వచ్చే ఏడాది ఫిబ్రవరి 20 నుంచి 29 వరకు నిర్వహించనున్నట్టు చిన్నజీయర్ స్వామి ప్రకటించారు. వీటితో పాటు ఈ ఏడాది దసరా నుంచి సమతామూర్తి సన్నిధిలోని దివ్యదేశాల్లో ప్రత్యేక సేవల్లో పాల్గొనే అవకాశం భక్తులకు కల్పిస్తున్నట్టు చిన్నజీయర్ స్వామి వెల్లడించారు.

# ఆఫీసర్‌కు ఇంట్లో పాతరేసిన క్లర్క్

**న్యూఢిల్లీ :** ఢిల్లీలో దారుణ హత్య జరిగింది. ఓ 42 ఏళ్ల వ్యక్తిని యువకుడు హత్య చేసి ఇంట్లోనే పాతి పెట్టాడు. ఆ తరవాత దానిపై సిమెంట్ పోసి ఎవరికీ అనుమానం రాకుండా జాగ్రత్తపడ్డాడు. చివరకు...పోలీసుల విచారణలో దొరికిపోయాడు. సెప్టెంబర్ 2వ తేదీన మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం..సర్వే ఆఫ్ ఇండియా డిఫెన్స్ ఆఫీసర్ మహేశ్ కుమార్ ఆగస్టు 29 నుంచి కనిపించకుండా పోయాడు. అదే ఆఫీస్‌లో క్లర్క్‌గా పని చేస్తున్న అనీస్ ఆయనను హత్య చేశాడు. తన గర్ల్‌ఫ్రెండ్‌తో క్లోజ్‌గా ఉంటున్నాడని, ఆ కోపంతోనే చంపేశానని పోలీసుల ముందు నేరం అంగీకరించాడు. అంతే కాదు. మహేశ్ కుమార్ తన వద్ద రూ.9 లక్షల అప్పు తీసుకున్నాడని, ఇప్పటి వరకూ తీర్చలేదని చెప్పాడు. డబ్బులు ఇవ్వకపోగా తన గర్ల్‌ఫ్రెండ్‌కి దగ్గరయ్యేందుకు చూశాడన్న కోపంతో ఐరన్ పైప్‌తో కొట్టి చంపాడు. పక్కా ప్లాన్ ప్రకారం ఈ హత్య చేశాడు నిందితుడు అనీస్. ఆగస్టు 28న వీకాఫ్ తీసుకున్నాడు. మార్కెట్‌కి వెళ్లి ఆరడుగులు పాలిథీన్ షీట్‌తో పాటు పార కొనుగోలు చేశాడు. మరుసటి రోజు మధ్యాహ్నం మహేశ్ కుమార్‌కి కాల్ చేసి ఆర్‌కే పురంలోని తన ఇంటికి రమ్మన్నాడు. ఇంటికి రాగానే పైప్ రెంచ్‌తో తలపై గట్టిగా కొట్టాడు. ఆ ధాటికి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు మహేశ్.



# కెమెరా కండ్లన్నీ ఆమె మీదనే..!

ప్రముఖ పారిశ్రామిక వేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ గణేశ్ చతుర్థి వేడుకలను ఘనంగా నిర్వహించారని తెలిసిందే. అంబానీ కుటుంబానికి ముఖ్యంగా సినీ ఇండస్ట్రీతో మంచి అనుబంధం ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తన ఇంట ఏదైనా వేడుక జరిగితే బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్‌తోపాటు వివిధ సినీ పరిశ్రమలకు చెందిన హీరోహీరోయిన్లు, ఇతర ప్రముఖులకు ఆహ్వానం అందిస్తుంటారు. ఈ వేడుకల్లో సినీ ప్రముఖులు సందడి చేశారు. అంబానీ ఇంట గణేశ్ చతుర్థి వేడుకల్లో ఆయా ఇండస్ట్రీకి చెందిన హీరోహీరోయిన్లు సందడి చేశారు. ముఖ్యంగా నేషనల్ క్రష్ రష్మికా మందన్నా ఈ వేడుకల్లో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. కెమెరా కండ్లన్నీ చీరకట్టులో క్యూట్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో సింగిల్‌గా వెళ్తున్న రష్మిక మందన్నాపైనే పడ్డాయి. రష్మికా జీ అంటూ మీడియా సిబ్బంది ఈ బ్యూటీని తమ కెమెరాల్లో బంధించేందుకు పోటీ పడ్డారు. ఇప్పుడీ విజువల్స్ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. ఈ వేడుకలకు బాలీవుడ్ నుంచి షారుఖ్ ఖాన్-గౌరీ ఖాన్ ఫ్యామిలీ, సల్మాన్ ఖాన్, మాధురీ దీక్షిత్ దంపతులు, పూజా హెగ్డే, రకుల్ ప్రీత్ సింగ్-జాకీ భగ్నానీ, ఐశ్వర్యరాయ్ బచ్చన్, రన్‌వీర్ సింగ్-దీపికా పదుకొణె, నయనతార-విఘ్నేష్ శివన్, కియారా-సిద్ధార్థ్ మల్హోత్రా, రితేశ్ దేశ్‌ముఖ్-జెనీలియా, అతియా శెట్టి-కేఎల్ రాహుల్, అహాన్ శెట్టి, అనన్య పాండే, సారా అలీఖాన్, ఇబ్రహీం ఖాన్, జాన్వీ కపూర్, అలియా భట్, శ్రద్ధా కపూర్, హేమమాలిని, రేఖా, కరిష్మా కపూర్, రకుల్ ప్రీత్ సింగ్, షాహిద్ కపూర్, అజయ్ దేవ్‌గణ్, రోహిత్ శెట్టి, ఆదిత్యా రాయ్ కపూర్, అర్జున్ కపూర్ తదితరులు హాజరయ్యారు. ఈ ఫొటోలు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి.

# రవితేజ టైగర్ నాగేశ్వర రావు సెకండ్ సాంగ్ ప్రోమో




టాలీవుడ్ యాక్టర్ రవితేజ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం టైగర్ నాగేశ్వర రావు 1970స్ కాలంలో స్టూవర్ట్‌పురంలో పాపులర్ దొంగగా చలామణిలో ఉన్న టైగర్ నాగేశ్వర్ రావు జీవిత కథ నేపథ్యంలో పాన్ ఇండియా సినిమాగా వస్తున్న ఈ మూవీకి డెబ్యూ డైరెక్టర్ వంశీ దర్శకత్వం వహిస్తున్నాడు. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం రెండో పాట ప్రోమోను రిలీజ్ చేశారు. ఫుల్ లిరికల్ వీడియో సాంగ్ రేపు విడుదల కానుంది. ఇటీవలే మేకర్స్ లాంఛ్ చేసిన ఫస్ట్ సింగిల్ ఏక్ దమ్ ఏక్ దమ్ సాంగ్.. హీరోహీరోయిన్లపై సాగుతూ మ్యూజిక్ లవర్స్ ను ఇంప్రెస్ చేస్తోంది. ఈ మూవీతో నుపుర్ సనన్ హీరోయిన్‌గా టాలీవుడ్ డెబ్యూ ఇస్తోంది. గాయత్రి భరద్వాజ్ మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. సీనియర్ నటి రేణూదేశాయ్ హేమలత లవణం పాత్రలో నటిస్తోంది. ఈ చిత్రాన్ని అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. బాలీవుడ్ యాక్టర్ అనుపమ్ ఖేర్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) అధికారి రాఘవేంద్ర రాజ్‌పుత్‌గా నటిస్తుండగా.. మురళీ శర్మ విశ్వనాథ శాస్త్రి పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. టైగర్ నాగేశ్వర రావు అక్టోబర్ 20న తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.

# నేను కూడా అలా అనుకోలేదు



సమంత తాజాగా తన ప్రస్తుత పరిస్థితి, ఫ్యూచర్ ప్రాజెక్టుల గురించి చెప్పింది. ఇక యువతకు సందేశాన్ని ఇచ్చే ప్రయత్నం చేసింది. తన జీవితంలో పాటించే మూడు సూత్రాలను తెలిపింది. నెటిజన్లు అడిగిన ప్రశ్నలకు సమంత ఇచ్చిన సమాధానాలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఇవన్నీ ఒకెత్తు అయితే.. తన ఫ్రెండ్ వెన్నెల కిషోర్‌కు లవ్యూ ఫర్ ఎవర్ అంటూ చెప్పిన విషెస్ హాట్ టాపిక్ అవుతున్నాయి. నెక్స్ట్ ప్రాజెక్ట్ మీద ఇంకా ఎలాంటి ప్లాన్స్ లేవు.. ఇంకా ఏదీ ఫిక్స్ కాలేదు.. కానీ చాలా సెలెక్టివ్‌గా చేస్తాను.. నా కంఫర్ట్ జోన్‌కు అవతల ఉండే సినిమాలే చేస్తాను అని సమంత చెప్పుకొచ్చింది. యాక్షన్ అడ్వెంచర్లు చేయాలని ఉంటుంది.. సిటాడెల్‌లో అద్భుతమైన యాక్షన్ సీక్వెన్సులుంటాయి.. షూటింగ్ చేయడం ఎంతో కష్టంగా అనిపించింది. కానీ ఎంతో ఇష్టంగా చేశాను.. అని సమంత చెప్పుకొచ్చింది.సమంత పాటించే మూడు సూత్రాలు ఇవేనట. ఏం జరిగినా దాని నుంచి బయటకు రావాలి.. ప్రశ్నించడం మానేయాలి.. ఏం జరుగుతుందో అదే జరుగుతుంది.. నిజాయితీ, సత్యం అనే వాటితో ముందుకు వెళ్లాలి అనే వాటిని సమంత పాటిస్తుందట. యూత్ తప్పుడు నిర్ణయాలు తీసుకోకుండా ఉండేందుకు ఏమైనా సలహాలు, సూచనలు ఇవ్వండి అని సమంతను ఓ నెటిజన్ అడిగారు. నేను వారిని తప్పుడు నిర్ణయాలు తీసుకోకుండా కాపాడగలను అని అనుకుంటున్నాను.. అయ్యో ఇక నా జీవితం ఇంతే.. అంతా అయిపోయింది దేవుడా? అని బాధపడుతుంటారు.. కానీ అది మీకు జరిగి నష్టం కానే కాదు.. అలాంటప్పుడే మీ జీవితం స్టార్ట్ అయినట్టు..మీరు వెళ్లే దారిలో ఎన్నో అడ్డంకులు, కష్టాలు వస్తాయి.. తప్పవు.. వాటిని ఎదుర్కోవాల్సిందే.. వాటిని ఎదుర్కొనే తరుణంలో మీరే స్ట్రాంగ్ అవుతారు.. అంత శక్తి మీలో ఉందని కూడా మీరు తెలుసుకోలేరు.. నాక్కూడా అదే జరిగింది.. 25 ఏళ్లకు నేను ఇలా వస్తాను అని నిలబడతాను అని అనుకోలేదు.. నా జీవితంలో జరిగిన పరిస్థితులను ఎదుర్కొన్నాను.. నేను ఇంత స్ట్రాంగ్‌గా, ధైర్యంగా ఒకప్పుడు ఉండేదాన్ని కాదు.. జీవితమంటే అదే అంటూ సమంత చెప్పుకుంటూ పోయింది. ఇక సమంత తన ఫ్రెండ్ వెన్నెల కిషోర్‌కు లవ్ యూ ఫర్ ఎవర్ అంటూ విషెస్ చెప్పిన పోస్ట్ కూడా వైరల్ అవుతోంది.

# అప్పుడు అలా మోసపోయాడా..?




టాలీవుడ్ కింగ్ నాగార్జున నటించిన మన్మథుడు సినిమాకు ప్రత్యేక స్థానం ఉంటుంది. నాగ్ నటించిన చిత్రాల్లో ఎన్నో ఎవర్ గ్రీన్ క్లాసిక్ హిట్స్ ఉంటాయి. అందులో మన్మథుడు కూడా ఉంటుంది. రీసెంట్‌గానే మన్మథుడు సినిమాను మళ్లీ థియేటర్లో రిలీజ్ చేశారు. మంచి రెస్పాన్స్ కూడా వచ్చింది. థియేటర్లు హౌస్ ఫుల్ అయ్యాయి. వింటేజ్ డీఎస్పీ, నాగ్‌లను చూసి అంతా నాటి కాలానికి వెళ్లిపోయారు. పాటలకు థియేటర్లో మోత మోగిపోయింది. అలా మన్మథుడు సినిమాను బాగానే సెలెబ్రేట్ చేసుకున్నారు ఫ్యాన్స్. అయితే సోషల్ మీడియా ఎప్పుడు ఎంత వేగంగా పని చేస్తుందో, అందులో నెటిజన్లు ఎంత షార్ప్‌గా ఉన్నారో చెప్పాల్సిన పని లేదు. ఏదైనా ట్యూన్ వస్తే.. అది ప్రపంచంలోని ఏ మూల నుంచి కాపీ కొట్టారో చెబుతున్నారు.. ఏదైనా ఒక షాట్, సీన్ పెడితే.. అది ఏ హాలీవుడ్ మూవీలోంచి తీసుకొచ్చారో క్షణాల్లో బయటపెట్టేస్తున్నారు. అలా సోషల్ మీడియా ద్వారా ఎన్నో విషయాలు బయటకు వస్తున్నాయి.తాజాగా మన్మథుడు సినిమాలోని పారిస్ సీన్, ఆ బ్లాక్ గురించి ఓ నిజం బయటకు వచ్చింది. ఆ సీన్ అసలు పారిస్‌లోనే జరగలేదట. ఆ ప్లేస్ పారిస్‌లోనే లేదట. అది ఆస్ట్రియాలో ఉందట. అంటే 20 ఏళ్ల క్రితం ఆస్ట్రియాను ప్యారిస్ అని చెప్పి జనాలను భలే మోసం చేసేశాడు నాగార్జున అండ్ టీం. నీళ్లంటే భయం, ఆ బ్రిడ్జ్ దాటను అని నాగార్జున అనే సీన్ అందరికీ గుర్తుండే ఉంటుంది. ఆ బ్రిడ్జ్ ప్యారిస్‌లో లేదట. ఆస్ట్రియాలో ఉందట.

# జైలర్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ స్టోరీకి అల్లు అర్జున్ ఇంప్రెస్..!



ఈ ఏడాది తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన జైలర్ సినిమాతో ఇండస్ట్రీని షేక్ చేశాడు కోలీవుడ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ . ఈ స్టార్ డైరెక్టర్ కొత్త సినిమాకు సంబంధించిన వార్త ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో నెల్సన్ దిలీప్ కుమార్ సినిమా చేయబోతున్నాడని వార్తలు తెరపైకి వచ్చాయి. తాజాగా దీనిపై క్రేజీ న్యూస్ ఒకటి సోషల్ మీడియాలో టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఇటీవలే అల్లు అర్జున్‌కు నెల్సన్ ఓ స్క్రిప్ట్‌ను వినిపించగా.. పాజిటివ్‌గా స్పందించాడట బన్నీ . అల్లు అర్జున్ ప్రస్తుతం సుకుమార్ డైరెక్షన్‌లో పుష్ప.. ది రూల్ చేస్తున్నాడని తెలిసిందే. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ 2024 ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇదిలా ఉంటే మరోవైపు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఓ సినిమా బన్నీ లైన్‌లో ఉంది.సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో కూడా మరో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు. భూషణ్ కుమార్ టీ సిరీస్, సందీప్ హోం బ్యానర్ భద్రకాళి పిక్చర్స్ బ్యానర్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ 2025లో సెట్స్ పైకి వెళ్లనుంది. %బూా%23 ప్రాజెక్ట్‌గా రాబోతున్న ఈ సినిమాలో నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే ఇలా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీ షెడ్యూల్‌తో ఉన్న అల్లు అర్జున్ మరి నెల్సన్ దిలీప్ కుమార్ ప్రాజెక్ట్‌ను ఎప్పుడు సెట్స్‌పైకి తీసుకెళ్తాడనేది మాత్రం సస్పెన్స్ నెలకొంది.

# మలయాళ నిర్మాతను పెళ్లి చేసుకోబోతున్న త్రిష?



- ఇండస్ట్రీలోకి త్రిష అడుగుపెట్టి 21 ఏళ్లు
- ప్రస్తుతం త్రిష చేతిలో అరడజను సినిమాలు
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న త్రిష పెళ్లి వార్త

సినీ పరిశ్రమలో త్రిష అడుగుపెట్టి 21 ఏళ్లు అవుతున్నా ఇప్పటికీ ఆమె క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. వన్నె తగ్గని అందంతో ప్రేక్షకులను ఇప్పటికీ ఆమె కట్టిపడేస్తోంది. హీరోయిన్ గా ఇప్పటికీ తన సత్తాను చాటుతోంది. ప్రస్తుతం ఆమె చేతిలో అరడజను సినిమాలు ఉన్నాయంటే త్రిష డిమాండ్ ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు.

మరోవైపు త్రిష గురించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఓ మలయాళ నిర్మాతను త్రిష పెళ్లాడబోతోందనేదే ఆ వార్త. గతంలో ఓ సినిమా సందర్భంగా ఇద్దరి మధ్య ప్రేమ చిగురించిందని సమాచారం. త్వరలోనే వీరిద్దరూ పెళ్లిపీటలు ఎక్కబోతున్నారని చెపుతున్నారు. ఈ వార్తలు ఎంత వరకు నిజమనేది వేచి చూడాలి. మరోవైపు గతంలో త్రిషకు ఓ వ్యాపారవేత్తతో ఎంగేజ్ మెంట్ జరిగింది. ఆ తర్వాత కొన్ని కారణాల వల్ల వారి బంధం పెళ్లి వరకు వెళ్లలేకపోయింది

## కృష్ణ ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లో

# కల్తీ ఆహారం కలకలం

**- వినియోగదారుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకులు**

**- ఇక్కడ తినే ఆహారం జంతువులు తినే ఆహారం కంటే హీనం**

**- పత్తా జాడలేని సంబంధిత ఆహార భద్రత అధికారులు**





**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)**ప్రజారోగ్యంతో తినుబండారాల వ్యాపారులు చెలగాటమాడుతున్నారు. ముఖ్యంగా మేడ్చల్ పట్టణంలోని బస్ డిపో ముందు ఉన్న కృష్ణ ఫాస్ట్ సెంటర్ ఫుడ్ సెంటర్ నిర్వాహకులు తమ వంటల్లో వినియోగిస్తున్న కుళ్లిపోయిన మాంసం వాడుతూ ప్రజారోగ్యంతో వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఫ్రిడ్జ్ లలో వారాలు తరబడి నిల్వ ఉన్న ఆహారాన్ని వేడివేడిగా ప్రజలకు వడ్డిస్తున్నారు. కాసుల మత్తులోకునారిల్లుతున్న యజమానులు ప్రజారోగ్య విషయాన్ని పెడచెవిన పెట్టి, నాణ్యతా ప్రమాణాలు లేని ఆహారాన్ని వినియోగదారులకు వడ్డిస్తున్నారు. దీంతో వ్యాపారులకు ఆదాయం దండిగా ఉన్నా, ప్రజలు మాత్రం అనారోగ్యాల భారిన పడుతున్నారు. రుచి, ఆకర్షణ కోసం వివిధ రకాల రంగులు, ఇతర రసాయనాలను వినియోగించడంతో వాటి ప్రభావం ప్రజల ఆరోగ్యంపై పడుతోంది. కృష్ణ ఫాస్ట్ ఫుడ్ లో భోజనాలకు వెళితే అనారోగ్యాన్ని కొని తెచ్చుకోవాల్సిన దుస్థితి మండలంతో పాటు పట్టణ ప్రజలకు నెలకొంటుందని స్థానికుల ఆరోపిస్తున్నారు. మేడ్చల్ పురపాలక సంస్థ పరిధిలోని ఆహారభద్రత శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడంతో కృష్ణ ఫాస్ట్ ఫుడ్ వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. పురపాలక సంఘం పరిధిలో ఇంత ఆహార కల్తీ జరుగుతున్న పట్టించుకోవాల్సిన నియంత్రణాధికారులు, మేడ్చల్






పురపాలక సంఘం కమిషనర్ త్రిలేశ్వర్, శానిటరీ అధికారులు, మామూళ్ల మత్తులో జోగుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో హెరీటల్ యజమానులకు ఆడిందే ఆట, పాడిందే పాటగా కొనసాగుతోంది. పూర్తిగా కుళ్ళిపోయిన మాంసంకు మసాలా వాడి వండి వడ్డిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా మాంసాహార హెరీటల్ నిర్వహిస్తున్న కృష్ణ ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకులు కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదు. సగం ఉడకబెట్టిన మాంసం పదార్థాలు, పచ్చిమాంసం వంటి వాటిని వారాలు తరబడి ఫ్రిజ్ లో భద్రపరిచినవి, కోటింగ్ వేసినవి, రాత్రి పూట వ్యాపారం పూర్తయిన తర్వాత మిగిలినవి కూడా ఫ్రిజ్ ల్లో నిల్వ ఉంచి ఉదయంవేం అమ్మేస్తున్నారు. దాదాపుగా అన్ని హెరీటళ్ళలో ఇదే తంతు జరుగుతోంది. అలాగే వంట సమయంలో వినియోగించే వస్తువులు నాసిరకమైనవిగా ఉంటున్నాయి. రుచి, రంగులను వాసనతో ఆహార పదార్థాలు ఉండేలా రసాయనాలను వినియోగిస్తున్నారు. పైపై కోటింగ్ తో ప్రజలను ఆకర్షిస్తూ వారి ఆంరోగ్యలత్లో చెలగాటమాడుతున్నారు. కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యాపారాలు చేస్తూ కోట్లు కూడబెట్టుకుంటున్నారు. దీంతో వ్యాపారులు ప్రజారోగ్యాన్ని ఫణంగా పెట్టి నిల్వ ఉన్న ఆహారాన్ని, చనిపోయిన కోళ్ళ కుళ్లిపోయిన మాంసాన్ని వండి నిర్భయంగా వడ్డిస్తున్నారు. వీరికి మేడ్చల్ డిపో ముందు ఉన్న బ్రాంచ్ కాకుండా మరో రెండు బ్రాంచ్ లు ఉన్నట్లు ఆ బ్రాంచ్ లో కూడా ఇదే తంతు జరుగుతుందని వినియోగదారులు ఆరోపిస్తున్నారు తక్షణమే ఉన్నంత స్థాయి అధికారులు కృష్ణా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ పై తగిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు

## కెనడాతో దౌత్యవివాదంపై

# భారత ఆర్మీ స్పందన

- ఈ వివాదం కారణంగా కెనడాతో రక్షణ రంగ సంబంధాలు తెగిపోవన్న ఆర్మీ ఉన్నతాధికారి
- రక్షణ రంగంలో కెనడాతో సహకారం యథాతథంగా కొనసాగుతుందని స్పష్టీకరణ
- చైనాతో వివాదం నెలకొన్న సమయాంలోనూ ఇదే జరిగిందని వెల్లడి



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత్–కెనడా వివాదం ఇరు దేశాల రక్షణ రంగం సంబంధాలపై ఎటువంటి ప్రభావం చూపదని ఆర్మీ ఉన్నతాధికారి మేజర్ జనరల్ అభినయ రాయ్ వ్యాఖ్యానించారు. న్యూఢిల్లీలో మరికొన్ని రోజుల్లో జరగనున్న ఇండో పసిఫిక్ ఆర్మీ చీఫ్‌ల సమావేశంలో (ఐపీఏసీసీ) కెనడా పాల్గొంటుందని ఆయన స్పష్టం చేశారు. కెనడా ఆర్మీ డిప్యూటీ కమాండర్ మేజర్ జనరల్ పీటర్ స్కాట్ ఈ సమావేశంలో పాల్గొనేందుకు వస్తున్నారని వెల్లడించారు. ఐపీఏసీసీపై తాజాగా జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఐపీఏసీసీ లాంటి కీలక సమావేశాలపై ప్రస్తుత దౌత్య వివాదాలు ప్రభావం చూపవని చెప్పారు. “అది మాపై ఎటువంటి ప్రభావం చూపించదు. కెనడా డిప్యూటీ చీఫ్ తన బృందంతో సహా ఇక్కడకు వస్తున్నారు” అని వ్యాఖ్యానించారు. చైనాతో వివాదం నెలకొన్న సమయంలోనూ ఇదే జరిగిందని గుర్తు చేశారు.

మరోవైపు, కెనడాకు చెందిన కల్నల్ టాడ్ బ్రెయిత్‌వెయిట్ కూడా ఇదే తరహా అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న దౌత్యవిభేదాలు రక్షణ రంగ సంబంధాలపై ప్రభావం చూపకూడదని తాను ఆశిస్తున్నట్లు వెల్లడించారు. కెనడాలో ఖలిస్థానీ మద్దతుదారుడు హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య ఇరు దేశాల మధ్య దౌత్యపరంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసిన విషయం తెలసిందే. నిజ్జర్ హత్య వెనక భారత నిఘా వర్గాల హస్తం ఉండిఉండొచ్చన్న కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. అయితే, భారత్ ఈ ఆరోపణలు అసంబద్ధమంటూ తోసిపుచ్చింది.

## పార్కు స్థలాన్ని కాపాడి

# అభివృద్ధి చేయండి

**-ఎన్.ఎం.సీ కమిషనర్‌కు 23వ డివిజన్ వాసుల విజ్ఞప్తి**



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** నిజాంపేట్ కార్పొరేషన్‌లోని ప్రగతి నగర్ 23వ డివిజన్ పరిధిలో సాయి కీర్తి లేఔట్, సర్వేనెంబర్ 180 లో గల పార్క్ స్థలంను కాపాడి అభివృద్ధి చేయాలని కోరుతూ ఎన్.ఎం.సీ మున్సిపల్ కమిషనర్‌కి బుధవారం కాలనీ ప్రజలు ఒక వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్కు స్థలం కాకుండా వాటర్ ట్యాంక్ నిర్మాణం కూడా చేయడం జరిగింది కానీ వాటర్ ట్యాంక్ నిర్మాణం తర్వాత పార్కును అభివృద్ధి చేయకపోవడం వల్ల పార్కులో కొంత స్థలం ఆక్రమణకు గురైందని, మిగిలిన స్థలం చుట్టుపక్కల అపార్ట్మెంట్ ప్రజలందరూ కలిసి నగదు సేకరించుకొని గతంలో గోడ నిర్మాణం చేయడం జరిగిందని వివరించారు. కానీ ఇటీవల కాలంలో జీవో 59 కింద ఈ పార్క్ స్థలాన్ని కూడా పెట్టినట్టు తమకు సమాచారం వచ్చిందని, కావున లేఔట్ ప్రకారం వాటర్ ట్యాంక్, పార్క్ స్థలం దాదాపు (450 గజాలు) స్థలాన్ని రక్షించి, పార్కు స్థలం మొత్తం మట్టితో లెవెలింగ్ చేయించి మొక్కలు నాటి పార్కు అభివృద్ధి చేస్తే కాలనీ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, దీంతో ప్రజా ఆస్తులను కాపాడే అవకాశం ఉంటుందన్నారు. కావున తక్షణమే పార్క్ స్థలం పరిశీలించి, నిధులు కేటాయించి అభివృద్ధి చేసి ప్రజా అవసరాలకు వినియోగించి ప్రజా అభిమానాన్ని చురగొనాలని కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలోప్రసాదరావు, సాయి కుమార్, మలికార్జున్ రెడ్డి, వెంకట్రావు, ఆర్కే, సైదా రెడ్డి, వీరా రెడ్డి, యోగానంద్, నరసయ్య, భాస్కర్ రెడ్డి, నారాయణరావు, ప్రభాకర్, నిజాంపేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్, ట్రేడర్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మీర్పేట్‌లో బీఆర్ఎస్ పార్టీ

# కార్పొరేటర్ భర్త గుండా గిరి

**అధికార అహంతో ఆటో డ్రైవర్ పై విచక్షణంగా దాడి**

**ఇంట్లో ఉన్న వ్యక్తిని పిలిచిమరి దుర్భాషలాడుతూ దాడి**

**ప్రజలపై గుండాయిజం చేస్తున్న కార్పొరేటర్ సురేఖ భర్త రమేష్**



**మీర్పేట్ (ప్రశ్న న్యూస్)** మీర్పేట్ మునిసిపల్ కార్పొరేషన్ 39 వ వార్డ్ బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ సురేఖ భర్త రమేష్ ప్రజలపై హంగామా చేశాడు. ఇంట్లో ఉన్న ఆటో డ్రైవర్ నీ బయటకు పిలిచి ఆటో రోడ్డు పై ఎందుకు పార్క్ చేశావ్ అంటూ బూతు పురాణం తో అడ్డగోలుగా దూషించి దాడి చేసి వాగ్వాదానికి దిగాడు. కేవలం ఆటో డ్రైవర్ తన ఇంటి ముందు బండి పార్క్ చేసినందుకు వీధి రౌడీలా ప్రవర్తించాడని, ఎందుకు దాడి చేశావు అని ప్రశ్నిస్తే నేను రులింగ్ పార్టీ కార్పొరేటర్ ను ఏం చేసుకుంటావో చేసుకో అంటూ బూతులు తిడుతూ దాడి పాల్పడ్డాడని బాధితుడు అవేదన వ్యక్తం చేశారు. విద్య శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేరు చెప్పుకొని ఇలా రౌడియిజం చేస్తారని స్థానికులను భయోందళనకు గురి చేస్తున్నారని, మీడియా ముందుకు వచ్చి చెప్పేటందుకు వెనకడుగు వేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీని, మంత్రి సబితా ఇంద్ర రెడ్డిని అడ్డుపెట్టుకొని ప్రజలపై రౌడీయిజం, దౌర్జన్యం చేస్తున్న ఇలాంటి వారిపై మంత్రి కేటీఆర్ స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే మీర్పేట్ పోలీసులు తక్షణం చర్య తీసుకొని బాధితులకు న్యాయం చేయాల్సిందిగా ఆవేదన వ్యక్తం చేశారు.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588